


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

బుధవారం 6 ఆగస్టు 2025 పేజీలు 8

# విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలి

## జిల్లా కలెక్టర్ మను చౌదరి



దుండిగల్ మేజర్ న్యూస్ : విద్యార్థులకు పరిశుభ్రమైన పౌష్టికాహారాన్ని అందించి వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం కుషాయిగూడలో నిర్వహిస్తున్న తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కాలేజ్ గర్ల్స్ కుత్బుల్లాపూర్ వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆకస్మికంగా సందర్శించారు. వసతి గృహంలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని రికార్డులు పరిశీలించారు. స్టోర్ రూమ్ ను, వంటగదిని ఆహారాన్ని పరిశీలించారు. విద్యార్థుల స్టడీ అవర్ ను పరిశీలించారు. ఏ ఏ సబ్జెక్ట్ లు ఎలా సిద్ధం అవుతున్నారని అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఆటలు ఆడుతారని, భవిష్యత్తులో మీరేం అవుతారని, మీ ఆశయం ఏమిటని విద్యార్థులను అడిగి తెలుసుకు న్నారు. వ్యక్తిత్వ వికాసం పెంపొందించే మంచి మాటలు విద్యార్థులకు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి వత్తిడి లేకుండా చదవాలని సూచించారు. వెనుకంజలో ఉన్న సబ్జెక్టుపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని తెలిపారు. విద్యార్థులు లక్ష్యా న్ని నిర్దేశించుకుని కష్టంతో కాకుండా ఇష్టంగా చదవా లని, మానసిక ఒత్తిడికి గురికావొద్దని సూచిం చారు. హైస్కూల్ విద్యార్థుల భవిష్యత్తుకు తొలిమెట్టు అని, భవిష్యత్ లక్ష్య సాధనకు దిక్సూచి అని తెలిపారు. మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్న%శీ%, రాత్రి భోజనం, స్నాక్స్ అందిస్తూన్నారా అని ఆరా తీశారు. ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధికారి కాంతమ్మ, కాప్రా ఎమ్మార్వో సుచరిత, ప్రిన్సిపల్ సునీత రాణి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా ఉంటా

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని నిరుపేదలను ఆదుకోవాల్సిన బాధ్యత తనపై ఉందని స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కలిసి ఫతేనగర్ డివిజన్లోని అమృత తండాలో ఉంటున్న నిరుపేదలకు అండగా ఉండాలని కోరారు. వర్షం వస్తే వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని అన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కొంతమందికి డబల్ బెడ్ రూమ్ లు కేటాయించామని తెలిపారు.. ఇంకా కొంతమంది నిరుపేదలు ఉన్నారని వారినీ కూడా మానవతా దృక్పథంతో ఆదుకోవాలని కోరారు..వీరికి కైతలాపూర్ లో అందుబాటులో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని కొట్టారు. అదేవిధంగా అమృత తండా ప్రాంతంలో వర్షం వచ్చినప్పుడు అక్కడ ఉన్న నాలా పొంగిపొర్లి వారి నివాసాలు నీట మునిగి వారి పరిస్థితి దుర్భరంగా మారుతుందని అన్నారు. సమస్యను పై అధికారులతో చర్చించి పరిష్కారం దిశగా కృషి చేస్తానని ఈ సందర్భంగా కమిషనర్ అపూర్వ చౌహాన్ తెలిపారు...

# ప్రతి పేదకు సంక్షేమ పథకాలు అందించడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం

## మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ప్రతి పేదకు సంక్షేమ పథకాలు అందించడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి నియోజకవర్గం ఇన్ ఛార్జ్ మైనంపల్లి హన్మంతరావు అన్నారు. మంగళ వారం ఆయన తన కార్యాలయంలో మాట్లా డుతూ..భారత దేశ చరిత్రలో ఎన్నడు లేని విధంగా పేద ప్రజలకు ఉచితంగా సన్నబి య్యం అందజేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేషన్ కార్డులపై ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకం అమలు చేస్తుండటంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గత 10 ఏళ్ళు కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణ ప్రజలు దొడ్డు బియ్యం తిన్నారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో సన్న బియ్యం తినగలుగుతున్నామని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని మైనం పల్లి తెలిపారు. అన్నం లేక పేద ప్రజలు చని పోవద్దనే మంచి ఉద్దేశంతో ఆనాడు యూపీ ఏ ప్రభుత్వం ఆహార భద్రత చట్టం తీసుకొచ్చి పేద ప్రజల కడుపు నింపిందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి తెలం గాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట



ప్రకారం సంక్షేమ పథకాలు అన్నీ నెరవేరుస్తున్నారని చెప్పారు. గత 10 ఏళ్ళలో బీఆర్ఎస్ ప్రభు త్వం, ఉప ఎన్నికలు ఉంటే ఆ నియోజక వర్గంలో ఆ సమయంలో తప్ప,ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డులు ఇవ్వ లేక పోయిందని విమర్శించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కొత్తగా రేషన్ కార్డులు ఇస్తున్నారని, 10 ఏళ్ళ పాలనలో రేషన్ కార్డులు లేని ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకా కొత్త రేషన్ కార్డులు, ఉచితంగా సన్నబియ్యం అందజేస్తుండటం తో ఆనందం వ్యక్తం చేస్తున్నార న్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇళ్ళ జపం చేసి 10 ఏళ్ళయినా ఇవ్వ లేదని , కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళతో పేద మధ్య తరగతి ప్రజల సొంతింటి కలని నిజం చేస్తుందన్నారు. వరుసగా సంక్షేమ పథ కాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలు రాష్ట్ర వ్యాప్తంగా కృతజ్ఞత భావనతో పాలాభిషేకా లు చేస్తూ హర్షం వ్యక్తం చేస్తున్న విషయం మనందరి తెలిసిందేనన్నారు. కొత్తగా సన్న బియ్యం ఇవ్వడం వల్ల రాష్ట్ర ప్రభు త్వంపై రూ.2858 కోట్లు అదనపు భారం పడిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వాకం వల్ల ఇప్పటికే ఆర్థిక లోటు కనిపిస్తున్నప్పటికి సీఎం రేవంత్ రెడ్డి, 6 గ్యారెంటీల హామీలను విజయవంతంగా అమలు చేస్తున్నారని చెప్పారు. ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజల ఆశీస్సులతో ముందు కు వెళుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఎప్పుడు, ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీదే ఘన విజయమని మైనంపల్లి హన్మంతరావు ధీమా వ్యక్తం చేశారు.

# డ్రైనేజీ సమస్యను ఎప్పటికప్పుడు శాశ్వతంగా పరిష్కరించాలి : ఎర్రబెల్లి సతీష్ రావు




నిజాంపేట్ మేజర్ న్యూస్ : స్థానికంగా నెలకొన్న డ్రైనేజీ సమస్యను ఎప్పటికప్పుడు శాశ్వతంగా పారిష్కరించలని ఎర్రబెల్లి సతీష్ రావు అధికారులను కోరారు. మంగళవారం 124 డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి ప్రధాన రహదారి గోవింద్ హెూటల్ చౌరస్తా నుండి జయ నగర్ కాలనీ లోకి డ్రైనేజీ నీరు పొంగి రోడ్ల మీద ప్రవహిస్తుండడంతో జయనగర్ కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్య తెలుసుకున్నా బిఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు సంఘటనా స్థలానికి వెళ్లి కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిహెచ్ఎంసి సిబ్బంది కేవలం తాత్కాలిక మరమ్మతులు మాత్రమే చేసి నీటిని కొన్ని రోజులవరకు మాత్రమే రాకుండా ఆపుతున్నారు కానీ శాశ్వతంగా పరిష్కారం అయ్యేలా చేయట్లేదన్నారు. కాలనీ వాసులే కాకుండా ఆ రోడ్డు నుండి వెళ్లే ప్రయాణికులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాములు గౌడ్ , కళ్యాణ్, చేజర్ల రాములు, సాయి గౌడ్, అరుణ్ రెడ్డి, జయనగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థినికి ఆర్థిక సాయం




నిజాంపేట్ మేజర్ న్యూస్ : హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్ఐటి ర్యాంక్ సాధించిన పేదింటి సరస్వతీ పుత్రిక పానుగోతు ధనలక్ష్మికి మంగళవారం దాత విద్యుత్ శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్ గా పని చేస్తున్న జి. స్వప్న సహకారంతో రూ. 15,000 ఆర్థిక సహాయం అందించినట్లు ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లా, దామరచెర్ల మండలం, వీర్లపాలెం గ్రామానికి చెందిన పానుగోతు సైదా నాయక్ సునీత రెండో కుమార్తె ధనలక్ష్మి ఈ ఏడాదిలో జేఈఈ మెయిన్స్ లో పుదుచ్చేరి యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ సీటు సాధించిందన్నారు. తండ్రి సైదా నాయక్ మార్బుల్ పాలిష్ మిల్లులో దినసరి కూలిగా పనిచేస్తూ నలుగురు పిల్లల్ని చదివిస్తున్నాడని, ధనలక్ష్మి అడ్మిషన్ ఫీజు కొరకు ఇబ్బందిలో ఉన్న కుటుంబానికి దాతల సహకారంతో ఆసరాగా నిలబడి ఆర్థిక సాయం అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భరత్, కరుణాకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియాను విశ్వ విద్యాలయంగా ప్రకటించాలి

## ఎస్కి గవర్నింగ్ కౌన్సిల్ తీర్మానం

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): గచ్చిబౌలి లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియాను స్వయం ప్రతిపత్తిగల విశ్వవిద్యాలయంగా ప్రకటించాలని, ఇందుకు అయిదుగురు సభ్యులతో కూడిన కమిటీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి మరొకసారి విజ్ఞప్తి చేయాలనీ మంగళవారం 5 జులై, 2025 న ఎస్కీ లో జరిగిన ఇంజనీరింగ్ స్టాఫ్ ఆఫ్ కాలేజీ అఫ్ ఇండియా గవర్ని%శీ%గ్ సమావేశంలో తీర్మానించారు. సీనియర్ ఇంజనీర్ ఎం. శ్యామ్ ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సభ్యులు మాట్లాడుతూ కలకత్తా హెడ్ క్వార్టర్ గా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియా ఆధ్వర్యంలో గత నాలుగు దశాబ్దాలుగా హైదరాబాద్ లో పనిచేస్తున్న ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా ఆసియాలోనే ఒక ప్రతిష్టాత్మక శిక్షణ సంస్థగా నాటి భారత రాష్ట్రపతి వెంకటరామన్ చేతులమీదుగా స్థాపించడం జరిగిందని, ఇప్పటికే దేశ విదేశాల్లోని వేలాది మంది ఇంజనీరింగ్ మరియు నాన్ ఇంజనీరింగ్ అభ్యర్థులకు ఎన్విరాన్ మెంట్ మేనేజిమెంట్, క్లయిమేట్ ఛేంజ్, పవర్ అండ్ ఎనర్జీ, వాటర్ రిసోర్సెస్ డెవలప్మెంట్, మైనింగ్, మేనేజిమెంట్ టెక్నాలజీ, క్వాలిటీ అండ్ ప్రొడక్షన్, ఐటీ తదితర వాటిల్లో శిక్షణ ఇస్తున్నందున భవిష్యత్తులో విశ్వ విద్యాలయంగా ఉంటే, కాలేజ్ స్థాయి పెరగటంతో పాటుగా ప్రస్తుత సీజన్ కు అనుగుణంగా వుండే ఎమర్జింగ్ టెక్నాలజీస్ కు సంబంధించిన కొత్త కోర్సులు ప్రవేశపెట్టే అవకాశం ఉంటుందని, ఇందువలన భారీగా ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని, విశ్వపథంలో దూసుకునిపోతున్న హైదరాబాద్ నగరానికి ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా విశ్వ విద్యాలయం మరొక మణిహారంగా నిలించిపోయి ప్రభుత్వ ప్రతిష్ట కూడా పెరుగుతుందని గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు అభిప్రాయపడ్డారు. ఇందుకు సంబంధించిన ఫైల్ ప్రభుత్వం వద్ద ఇప్పటికే ఉందని, ఇంకా ఈ విషయంలో మరింత ఆలస్యం చేయకుండా అయిదుగురు సభ్యులతో కూడిన కమిటీ త్వరలోనే ముఖ్యమంత్రిని కలిసి అనుమతులు సాధించేందుకు కృషి చేయాలనీ తీర్మానించారు. వీరిలో ముగ్గురు ఇతర విశ్వ విద్యాలయాలకు చెందిన వైస్ ఛాన్సలర్స్ సభ్యులుగా ఉంటారని



కౌన్సిల్ తీర్మానించడం జరిగింది. ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ గుర్తింపు వున్న స్కూల్ అఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్ 2008 లోనే ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ అఫ్ ఇండియా క్యాంపస్ లో ఏర్పాటు చేసి వందలాది మంది విద్యార్థులకు రెండేళ్ల వ్యవధిగల పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ ఇన్ ఫ్రా స్ట్రక్చర్ మేనేజిమెంట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ జనరల్ మేనేజిమెంట్ కోర్సులలో పలు స్పెషలైజేషన్ ద్వారా అతి తక్కువ ఫీజుతో విద్యార్థులను తీర్చిదిద్దితున్న ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఇండియా కు విశ్వ విద్యాలయ ప్రతిపత్తి లభిస్తే మరిన్ని కొత్త స్కూల్స్ ఏర్పాటు చేస్తామని కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు అన్నారు. సమావేశంలో కాలేజ్ ఉన్నతికోసం పలు అంశాలను చర్చించారు గవర్ని%శీ%గ్ సమావేశంలో వైస్ ఛైర్మెన్ ఎం. నాగరాజు, చెన్నయ్ వెల్లూర్ టెక్నాలజీ విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ రజత్ గుప్తా , ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కుమార్ మొలుగరం, జె ఎం టి యు వైస్ ఛాన్సలర్ టి. కిషన్ కుమార్ రెడ్డి ఆస్కి మాజీ డీన్ డాక్టర్ సుదర్శనం, డి ఆర్ డి ఓ డైరెక్టర్ జనరల్ వి. రాజబాబు, రాయపూర్ నేషనల్ ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ డైరెక్టర్ డాక్టర్ రమణారావు , తెలంగాణ స్టేట్ ఎడ్యుకేషన్, విమెన్ అండ్ ఇన్ ఫ్రా స్ట్రక్చర్ మేనేజింగ్ డైరెక్టర్ ఐ. గణపతి రెడ్డి, ఇనిస్టిట్యూట్ అఫ్ ఇంజనీర్స్ దుర్గాపూర్ మాజీ ఛైర్మెన్ సఫికుల్ ఇస్లామ్, రాంకీ ఇన్ ఫ్రా స్ట్రక్చర్ డైరెక్టర్ డాక్టర్ పిజి. శాస్త్రి, తెలంగాణ కౌన్సిల్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ నుండి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్, డాక్టర్ సీరం సత్యనారాయణ ఇంకా పలువురు సభ్యులు పాల్గొన్నారు.

# గిడ్డంగుల యజమానులతో సీఐ విజయవర్ధన్ సమావేశం



కొంపల్లి, మేజర్న్యూస్ః పేట్ బషీరాబాద్ పీఎస్ పరిధిలో గల గిడ్డంగుల యజమానులతో మంగళవారం సీఐ విజయవర్ధన్ అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దొంగతనాలు, ఆస్తి నేరాలకు సంబంధించిన అంశాలపై అప్రమత్తంగా ఎలా ఉండాలనే విషయాలపై సీఐ పలు సూచనలు చేశారు. నేరాలను అరికట్టేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతాయని, వాటి ప్రాముఖ్యతను సీఐ గిడ్డంగుల యజమానులకు వివరించారు. ప్రతీ ఒక్కరూ తమ గిడ్డంగుల పరిసరాల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా అమర్చుకోవాలని తెలిపారు.

# ఆనాటి మానవుడు ఏమి చేసాడు!!



విజయనగరం మ్యూజిక్ స్కూల్ కే.హనుమంత రావు ఇది మన శిల్ప కళా వైభవం..పాటను పాడారు.ఆనాటి మానవుడు ఏమి చేసాడు ఈనాటి మానవుడు ఏమి చూసాడు..అంటూ పాట స్ఫూర్తివంతం గా సాగింది.సింగర్ హనుమంత రావును రాజారామన్న అభినందించారు : **ముషీరాబాద్ా మేజర్ న్యూస్**

# 7న ఆరాధన 31వ వార్షికోత్సవం..!!



ఆరాధన కల్చరల్ అసోసియేషన్ 31వ వార్షికోత్సవం గురువారం 7న సాయంత్రం త్యాగరాయ గానసభలో నిర్వహిస్తున్నారు.9మంది వివిధ రంగాలకు చెందిన ప్రతిభా వంతులకు పురస్కారాలను ప్రధానం చేయనున్నారు.దా.ఎస్.రఘు చిక్కా రామదాసు పురస్కారం ఖాజావలికి దువ్వాడ రామారావు పురస్కారం జి.సత్యనారాయకు వైకే నాగేశ్వర్ రావు పురస్కారం నిర్మలా ప్రభాకర్ గుడిబండి వెంకట రెడ్డి స్మారక పురస్కారం వల్లీ శర్మకు సంగీత గురు పురస్కారం అయోధ్యారెడ్డి కి పాత్రికేయ పురస్కారం రాధారాణి కి లలిత సంగీత పురస్కారం శివాని రెడ్డి నాట్య పురస్కారం సంజన రెడ్డి నాట్య పురస్కారం- ప్రధానం చేస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు లోకం క్రిష్ణయ్య ఓ ప్రకటనలో తెలిపారు.జస్టిస్ భాషా నవాజ్ ఖాన్ మల్కాజ్ గిరి కోర్టు న్యాయ మూర్తి ముఖ్య అతిధిగా హాజరవుతారు.జి.హనుమంత రావు లంక లక్ష్మీనారాయణ డా. ఉమర్ ఖాన్ వి.వెంకట్రావు భాస్కర్ గుప్త చలపతి ములుగు శివ జ్యోతి అతిధులుగా హాజరవుతున్నారు.ఈ సందర్భంగా లలితారావు సమర్పణలో సినీ సంగీత విభావరి ఉంటుందని లోకం కృష్ణయ్య తెలిపారు: **ముషీరాబాద్ా మేజర్ న్యూస్**

# పాటల త్రివేణి.....!!



త్రివేణి సంగమం ఆధ్వర్యంలో రాజారామన్న ఆధ్వర్యం లో త్యాగరాయ గానసభలో పాటల విభావరి జరిగింది.కే.హనుమంత రావు విజయ నగరం విజయ ప్రసాదరావు జ్యోతి పాటలు పాడారు.:**ముషీరాబాద్ా మేజర్ న్యూస్**

# రాజ గోపాల్‌కు సత్కారం




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : శ్రీ కృష్ణ స్వరరాగ స్రవంతి ఆధ్వర్యంలో బీ. రాజ గోపాలకు సత్కారం త్యాగరాయ గానసభలో జరిగింది.తెలంగాణ పరిశ్రమలు శాఖ రిటైర్డ్ డైరెక్టర్ రాజ గోపాల్ రావు.ఆర్.చంద్ర శేఖరం జాయింట్ కమీషనర్ అఫ్ లేబర్ హైదరాబాద్ వంశీ ర ఘు రాం దైవజ్ఞ శర్మ గంటి చిం తా డ శ్రీనివాస రావు త్రినాధ్ రావు డా. రాజా వజ్జల మంతా వెంకట రమణ మూర్తి వై ఎస్ రామకృష్ణ - అతిధులుగా హాజరయ్యారు

## అపర భగీరథునికి అవినీతి మరక అంటించాలని చూస్తున్న కాంగ్రెస్‌కు ప్రజలే బుద్ధి చెబుతారు

### ఎమ్మెల్యే వివేకానంద్

దుండిగల్ మేజర్ న్యూస్ : అపర భగీరథునికి అవినీతి మరక అంటించాలని చూస్తున్న కాంగ్రెస్ కు ప్రజలే బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. మంగళవారం నగరంలోని బిఆర్ఎస్ భవన్ వేదికగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ద్వారా తెలంగాణ ప్రాంతాన్ని సస్య శ్యామలం చేసేందుకు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ చేసిన కృషిని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలంగాణ ప్రజానీకానికి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు వివరించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గండి మైసమ్మ లోని మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, మర్రి రాజశేఖర్ రెడ్డి, పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డిలు హాజరై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వీక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత పాలకుల హయాంలో అడుగడుగునా నిర్లక్ష్యానికి గురై పాలకుల అసమర్థ పాలనతో, తెలంగాణపై ఉన్న వివక్షతతో ఎటువంటి అభివృద్ధికి నోచుకోక బీడుబారిన తెలంగాణ ప్రాంతాన్ని మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ద్వారా సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడు, తెలంగాణ దార్శనికులు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల కాలంలో తన బృహత్తర ప్రణాళికలతో కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టుతో రైతన్న కళ్ళల్లో ఆనందం నింపి, నాడు దండగగా ఉన్న వ్యవసాయ రంగాన్ని పండుగగా మార్చిన గొప్ప నేత కెసిఆర్ అని తెలిపారు. కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టుతో తెలంగాణను సస్యశ్యామలం చేసి దేశంలోనే అత్యధిక దిగుబడి నిచ్చే రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దిన కెసిఆర్ పై అవినీతి మరక అంటించేందుకు ఈ స్కాంగ్రెస్ ప్రభుత్వం కుటిలయత్నాలు చేస్తుందన్నారు. దీనిని ప్రజలంతా గమనిస్తున్నారని, అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్ర ప్రగతిని కుంటుపరచిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. నేడు పెద్దలు హరీష్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో నాడు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ఆవశ్యకత, ఇంత భారీ ప్రాజెక్టు ద్వారా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రంగానికి కలిగిన లబ్ధిని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం పేరుతో చేస్తున్న అసంబద్ధ ఆరోపణలను నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలకు వివరించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి బిఆర్ఎస్ పార్టీయే రక్ష అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల సభ్యులు, నాయకులు, అభిమానులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ మేయర్ ఇంటి పరిసరాల్లో నాలా కుంగి వాటర్ ట్యాంకర్ కుప్పకూలిన ఘటనపై ఆప్ ఆగ్రహం



సోమాజిగూడ /మేజర్ న్యూస్ : నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి నివాసం ఉన్న రోడ్ నం.1, బంజారాహిల్స్ ప్రాంతంలో మంగళవారం ఉదయం తీవ్రమైన ప్రమాదం చోటుచేసుకుంది. సోమవారం రాత్రి కుండపోత వర్షానికి ప్రధాన నాలా కుంగిపోవడంతో, ఓ వాటర్ ట్యాంకర్ తాళం తప్పి కింద పడిపోయింది. ఈ ఘటనకు సంబంధించి జీహెచ్ఎంసీ అధికారుల నిర్లక్ష్యాన్ని విమర్శిస్తూ ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు ఘాటుగా స్పందించారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిద్ది సుధాకర్, పార్టీ నేతలు బుర్ర రామ గౌడ్, విజయ్ మల్లంగి, జావిద్ షరీఫ్, హేమాజిల్లోజు, శివాజీ, దర్శనం రమేష్ ,లతా పరిస్థితిని చూశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ "ఇది మామూలు నిర్లక్ష్యం కాదు, ప్రాణహాని కలిగించే స్థాయిలో ఉంది. ఇక్కడి కార్పొరేటర్ మరెవరో కాదు... మన నగర మేయర్. ఆమె ఇంటి ఎదుటనే ఇలా జరిగితే, మిగిలిన ప్రాంతాల్లో పరిస్థితి ఏంటీ?" అని తీవ్రంగా ప్రశ్నించారు.ఆప్ నేతలు ఆరోపిస్తూ మాట్లాడుతూ, "ప్రజలపై రోజుకో ట్యాక్స్ వసూలు చేసే ప్రభుత్వం, లోకల్ బాడీలు కనీస పౌర సదుపాయాలు కల్పించడంలో పూర్తిగా విఫలమవుతున్నాయి. వర్షం పడితే చాలు %-% నగర రహదారులు నదులుగా మారుతున్నాయి, నాలాలు కుంగిపోతున్నాయి. ప్రజలు ప్రతీ రోజు బిక్కుబిక్కుమంటూ బయటకి వస్తున్నారు. రక్షణ కోసం కాదు, ప్రమాదాల దాటవేత కోసం," అన్నారు."ప్రభుత్వం వెంటనే స్పందించి జీహెచ్ఎంసీలో పెచ్చరిల్లిన అవినీతిని అరికట్టాలి. ప్రాణ నష్టం జరగకముందే, యుద్ధప్రాతిపదికన రహదారులు, డ్రైనేజీ వ్యవస్థను బలోపేతం చేయాలి. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి," అని ఆప్ తెలంగాణ డిమాండ్ చేసింది.

## "నా అత్యున్నత విజయక్షణమే నా చీకటి ఘడియ కూడా": లిసా రే ఏ ఫ్లో హైదరాబాద్

- ఏప్రపంచ వ్యాప్తంగా 43 నగరాల్లో జీవించిన లిసా రే భావోద్వేగంగా చెప్పారు "భారతదేశం పరిపూర్ణం కాకపోయినా, జీవించడానికి ఇది ఉత్తమ దేశం"
- ఏ పునర్జన్మ, స్వీయ చికిత్స, కథ చెప్పే హక్కు గురించి ఫ్లో హైదరాబాద్‌లో లిసా రేతో ప్రత్యేక సంభాషణ




సోమాజిగూడ/మేజర్ న్యూస్: ప్రముఖ నటి, రచయిత, క్యాన్సర్ విజేత మరియు తర్జాతీయ స్థాయిలో ప్రేరణాత్మక వ్యక్తిత్వంగా పేరుగాంచిన లిసా రే, ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ %ఖీూ%) హైదరాబాద్ చాప్టర్ నిర్వహించిన "ది మేనీ లైవ్స్ ఆఫ్ లిసా రే" శీర్షికతో మంగళవారం సాయంత్రం రాడిసన్ బ్లూ హోటల్, బంజారాహిల్స్‌లో జరిగిన ఓ హృద్యమైన ఇంటరాక్టివ్ సెషన్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి 150కిపైగా మహిళలు హాజరై, ఆత్మపరిశీలన, చైతన్యం, నిజాయితీకి విస్తృతంగా శ్రీమంతమైన వేదికగా నిలిచింది.ఫ్లో హైదరాబాద్ చైర్‌పర్సన్ ప్రతిభా కుందా మాట్లాడుతూ"లిసా రే మాకు ఇచ్చింది ఒక ప్రసంగం కాదు, ఒక అద్దం. మనం ఎక్కడ ఉన్నామో అక్కడి నుంచే మనం ప్రారంభించాల్సిన అవసరాన్ని ఆమె గుర్తు చేశారు. మన కథలకు విలువ ఉంది అనే నమ్మకం కలిగించింది. అలాంటి నిజాయితీ నేటి సమావేశాన్ని ఎంతో ప్రత్యేకం చేసింది" అని పేర్కొన్నారు.మోడల్‌గా, నటిగా, రచయితగా, రోగిగా, తల్లిగా జీవించిన అనేక జీవితాల గురించి లిసా రే ఘాటుగా వ్యక్తమయ్యారు. "నా అత్యున్నత విజయ ఘడియ, నాకు అత్యంత చీకటి సమయంగా మారింది" అంటూ ఆమె వ్యాఖ్యానించారు."నేను అత్యంత క్రమశిక్షణ గల మోడల్‌ని. కానీ దీని కోసం భారీ మూల్యం చెల్లించాల్సి వచ్చింది. 37 ఏళ్ల వయసులో ఒక అసాధ్యమైన బ్లడ్ క్యాన్సర్ నిర్ధారణ అయింది. నేను ఐదు సంవత్సరాలు మించి బ్రతకనని వైద్యుడు చెప్పాడు. కానీ నా అంతరాత్మ మాత్రం నన్ను బలంగా నిలిపింది. ఇప్పుడు నేను 53ఏళ్ల వయసులో అత్యంత సంతృప్తికరమైన జీవితాన్ని గడుపుతున్నాను," అని ఆమె పేర్కొన్నారు.ఆరోగ్యంపై ఆమె స్పష్టమైన సందేశం: "మన ఆరోగ్యానికి మనమే బాధ్యత తీసుకోండి. ఆరోగ్యాన్ని ప్రాధాన్యత ఇవ్వండి." అని ఆమే తెలిపారు.విజయం అన్నదే సమస్యలు పరిష్కరించదని ఆమె తెలిపారు: "విజయం మన భావోద్వేగ ఆత్మవేదనను తొలగించదు. సమాజం నిర్వచించిన విజయాన్ని నేను ప్రశ్నించాల్సి వచ్చింది. లోపల నా భావాలు వేరుగా ఉండటంతో, నేను లోతుగా వెతకాల్సి వచ్చింది." సా రే క్యాన్సర్ నిర్ధారణ విషయాన్ని పబ్లిక్‌గా ప్రకటించిన మొదటి భారతీయ సెలబ్రిటీలలో ఒకరు. "రోగం అనేది లజ్జపడాల్సిన విషయం కాదు. నా శరీరం, నా జీవితం, నా వ్యాధిఅన్ని అంగీకరించడం వల్ల నాకు నిజమైన విముక్తి లభించింది" అని చెప్పారు .ఆత్మబలం గురించి మాట్లాడుతూ, ఆమె అన్నారు: "ధ్యానం నాకు స్థైర్యాన్ని ఇచ్చింది. మనం కార్లను శుభ్రం చేస్తాం, ఇంటి చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుతాం. కానీ మన మనసులో ఉన్న నెగెటివ్ ఆలోచనల్ని ఎందుకు శుభ్రం చేయము? ఆ లోపలికే పరిశుభ్రత అవసరం."ప్రపంచంలో 43 నగరాల్లో జీవించిన లిసా రే భారతదేశంపై అభిమానం వ్యక్తం చేస్తూ అన్నారు: "ఇండియా పరిపూర్ణ దేశం కాకపోయినా, జీవించడానికి ఇది ఉత్తమ స్థలం.""హైదరాబాద్ నాకు ఎంతో ప్రత్యేకం. ఇక్కడి ప్రజల ఆత్మీయత, ప్రేమ, భోజనం అన్నింటినీ నేను ప్రేమిస్తాను. మళ్లీ మళ్లీ ఇక్కడికే వస్తుంటాను," అని అన్నారు. ఈ కార్యక్రమం ఎఫ్.ఎల్.ఓ హైదరాబాద్ మహిళల అభివృద్ధికి, ఆత్మవిశ్వాసానికి, నాయకత్వానికి వేదిక కల్పించేందుకు చేపట్టిన విస్తృత దృక్పథంలో భాగంగా నిర్వహించబడింది. %ఖీూ% దృక్కోణం మహిళని ఆమె అంతఃశక్తితో, ఆశయాలతో, స్వరంతో, ఆత్మతో ఎదగాలనే ధ్యేయంతో పనిచేస్తోంది.

## ఖూబా కాలనీ నాలా పనులను పరిశీలించిన ఎమ్మెల్సీ మిర్జా బేగ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 05):జల్ పల్లి మున్సిపాలిటీ ఖూబా కాలనీలో 2కోట్ల హెచ్ఎండిఏ నిధులతో జరుగుతున్న డ్రైన్ నాలా పనులను మంగళవారం ఎంఐఎం ఎమ్మెల్సీ మిర్జా రహమత్ బేగ్, జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్, జల్ పల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ అబ్దుల్లా సాది, ఎంఐఎం నాయకులతో కలిసి పరిశీలించారు. ఖూబా కాలనీ డ్రైన్ నాలా పనుల కోసం ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ హెచ్ఎండిఏ కింద 2కోట్లు నిధులు మంజూరు చేయించారన్నారు. అందులో భాగంగా కోటి రూపాయల పనులు పూర్తయ్యాయని, మిగతా పనులు కూడా త్వరలోనే పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు హసన్ గాలిబ్, మాజీ కౌన్సిలర్ యహియా, డిఈ ఇస్రాత్ ఆయేషా, మున్సిపల్ మేనేజర్, మాజీ కౌన్సిలర్లు, ఎంఐఎం నాయకులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURTS: AT: HYDERABAD
O.S.NO. 2909 OF 2025
Between:
1. Paka Chandra W/o. late Paka Ramulu aged about 71 years, Occ: House Maker
2. Paka Sri Ramulu S/o. late Paka Ramulu aged about 55 years, Occ: RTC Employee, Both R/o. 8-4-544/54, B Shanker Lal Nagar, Erragadda,Hyderabad.
....Plaintiffs
And
1. The Tahsildar/ Mandal Revenue Officer, Ameerpet, Hyderabad.
2. All concerned
.... Defendants
To
All Concerned
Whereas the above named plaintiff's herein filed the above suit to declare them as the legal heirs of late. Paka Ramulu. The above suit is posted on 18.08.2025. Any body or all concerned who have any objection, right or interest shall approach the above court on 18.08.2025 at 10:30 A.M., either personally or through an advocate or-else the case will be heard and decided in your absence exparte.
// BY ORDER OF THE COURT//
Sd/- Sri. AAKULA MANIK PRABHU
ADVOCATE
18-5-761 & 762, A.N.Rao Nilayam, Opp: Hanuman Mandir Ground, Meekalbanda, Laldardaza, HYDERABAD – 500 053.
Ph: 9391031694

IN THE COURT OF HON'BLE XIX JUNIOR CIVIL JUDGE,CITY CIVIL COURT::HYDERABAD
O.S.No. 2449 OF 2025
BETWEEN:
MOHAMMED NAZEERUDDIN . . .PLAINTIFF
AND
THE THASLIDHAR & Others . . .DEFENDANTS
To
All concerned,
Whereas the above named Plaintiff has made application for Declaration of Legal Heir to this Court the defendant No.2 are hereby wanted to appear in this in person or by a pleader duly instructed on the llth day of August 2025 at 10.30 Otlock in the forenoon to Show Cause of against the Application if any, failing which the said Application will be heard and determined ex-parte.
Date: 05-08-2025
//By order Honble Court //
B.BHUVANESHWARI DEW
SRIKANTH CHARY K.M.M.A
SHREE MADHAVI KONDOJIT
N.RAJASHEKAR ADVOCATE & ASSOCIATES 09866,224227
#2-2-880, AMBERPET
HYDERABAD - 500013

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL SENIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT COURTS : AT KUSHAIGUDA.
O.S. NO. 481 OF 2025.
Between:
Smt. ANNAMMAL HARIHARAN & Two Others ...Plaintiffs
And
M/s. MARUTHI CONSTRUCTIONS & Another. ...Defendants.
To
ALL CONCERNED..
Please take notice that, the above named Plaintiffs herein have filed the Suit for declaring the Plaintiffs as joint owners of the Suit Schedule Property being the Class-I legal heirs of late Sri. A. Hariharan S/o. M. Adikesava Iyer, who expired on 03-03-2001. The matter is posted on 18-08-2025 for calling any objections and reply from the concerned parties if any, and you are hereby summoned to appear in person or through an Advocate duly instructed at 10.30AM on 18-08-2025 before this Hon'ble Court, failing which the matter will be heard and the same may be determined ex-parte.
SUIT SCHEDULE PROPERTY
All that part and parcel of residential house building bearing No. 5-74/3/D, over the Plot No.36( Western Part) admeasuring 200 sq. Yards situated in Sy.No. 38 of Chaitanyapuri, kothapet Village, Nagole Gram Panchayath, now known as Phanigiri Colony, Chaitanyapuri, Uppal Mandal, Medchal Malkajgiri District specifically bounded by :- NORTH : 40 Feet Road SOUTH : Plot No. 37 EAST : Part of Plot No. 36. WEST : 20 Feet Road.
Sd/- G.A.PADMANABHA RAO.
Advocate
11-12-222, Road No.4, Income Tax Colony, Sri Ramakrishnapuram,.
HYDERABAD - 500 035.
Phone : 98858 36922.

IN THE COURT OF THE HON'BLE III Addl. JUNIOR CIVIL JUDGE: Cum XXV Addl. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS. RANGA REDDY DISTRICT:: AT:: RAJENDERNAGAR.
O.S.No.416 of 2025
Between:-
1. Smt. Sunanda Kurichety W/o. Late. Sri. Prasad Rao Kurichety 2. Ram Kiran Kurichety Alias Kiran Ram Kurichety 3. Arun Kumar Kurichety & 4. Smitha Devi Kurichety are represented by their GPA Holder Sri. Dr. Modadugu Vijay Gupta AND 1. The Tahsildar/Mandal Revenue Officer Gandipet Mandal, Govt. of Telangana Ranga Reddy District. T.S. .... Plaintiffs
2. ALL CONCERNED .... Defendants
To
ALL CONCERNED
NOTICE
TO WHOMSOEVER IT MAY CONCERN
Please take notice that above named Plaintiffs represented by their GPA holder Sri.Dr.Modadugu Vijay Gupta filed the above suit against the Defendants seeking the relief of declaration to declare the Plaintiff No.1 Smt. Sunanda Kurichety is the wife, Plaintiff Nos.2 & 3 Sri.Ram Kiran Kurichety Alias Kiran Ram Kurichety & Sri. Awn Kumar Kurichety are sons & Plaintiff No.4 Ms. Smitha Devi Kurichety is the daughter & who are the only legal heirs, representatives and successors of the deceased Late. Sri. Prasad Rao Kurichety, who is the husband of Plaintiff No.1 & father of Plaintiff Nos.2to4 died on 04.09.2022 and plaintiffs are praying the Hon'ble Court to declare the Plaintiffs lto4 as Legal heirs, representatives & Successors of the deceased Late. Sri. Prasad Rao Kurichety, and to grant the Legal Status only and the suit stands posted on 29th day of August 2025 for appearance of the defendants in the above court.
If any person(s) is/are having any objections for declaring the Plaintiffs as legal heirs and Successors of the deceased Late. Sri. Prasad Rao Kurichety, as stated supra by the Hon'ble Court, may appear in person(s) or through Pleader duly instructed before the Hon'ble III Addl. Junior Civil Judge: Cum: XXV Addl. Judicial Magistrate of First Class at Rajendernagar Addl. District Courts Complex, T.S., on 29.08.2025 at 10.30 A.M., without fail & to file objections/counter if any, failing which the court shall proceed further in accordance with law.
(BY ORDER OF THE HON'BLE COURT).
Dated: 06.08.2025.
Place:Rajendernagar,R.R.Distt.
Sd/- R.K.Sudhir Kumar Surya Prakash Cheekoty G. Babu Rao & Smt.D.Krishna Veni Advocates # 42, West Marredpally Secunderabad-500 026.T.S.
Cell No:9246370671.

# వంశపారంపర్య భూమిపై హైకోర్టు ఉత్తర్వులు అమలు చేయాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ డిమాండ్ చేసింది. మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు విలేకరుల సమావేశంలో మానవ హక్కుల కమిషన్ తెలంగాణ అధ్యక్షులు ఎండీ. అంజాద్ ఖాన్ మాట్లాడుతూ, మీర్ కౌసర్ అలీ వంశస్తుల భూమి కొంపల్లి, సర్వే నెంబర్లు 101, 104.. 1962 లో కొంపల్లి నుండి పేట్ బషీర్ బాగ్ గ్రామ శివారులో కలిపారు. కొంపల్లి ఆనుకున్న గ్రామం పేట్ బషీర్ బాగ్, సర్వే నెంబర్స్ 25/1, 25/2, 93 ల్లో 254 ఎకరాల భూమి మీర్ కౌసర్ అలీ వంశస్తులకు సంబంధించిన కాస్ర పహణిలు, అడగల్ పహాణిలు ఉన్నాయని చెప్పారు. దీనిపై హైకోర్టు వెళ్లగా కోర్ట్ కూడా వారిదే అని స్పష్టమైన ఉత్తర్వులు ఇచ్చిందని తెలిపారు. 254 ఎకరాలు భూమికి హైకోర్టు ఆదేశాలు ఉన్న ఎమ్మార్వో అధికారులు వచ్చి ఇది ప్రభుత్వ భూమి అంటూ బెదిరింపులకు దిగుతున్నారని ఆరోపించారు. ప్రస్తుతం పొజిషన్లలో మీర్ కౌసర్ అలీ వంశస్తుల వారసులు ఉన్నారని తెలిపారు. ఈ 254 ఎకరాల భూమి పై రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ అధికారులతో విచారణ జరిపించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ జమీల్ అంహద్, మీర్ కౌసర్ అలీ, అంజాద్ ఖాన్, ఆవుల నవీన్, యాసీన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌బీహెచ్ కాలనీ వాసుల సమస్యలను పరిష్కరిస్తాం : పావని

ముషీరాబాద్ మేజర్ న్యూస్గాంధీనగర్ డివిజన్,అశోక్ నగర్ ఎస్ బీ హెచ్ కాలనీలోలి మంగళవారం స్థానికులు మరియు బీజేపీ నేతలతో కలిసి గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ పర్యటించారు. కాలనీ వాసులను కలిసి స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు వారి సమస్యలపై వినతి పత్రాన్ని కార్పొరేటర్ కి అందజేశారు.కాలనీ లో వెలగని స్ట్రీట్ లైట్స్,గతుకుల, గుంతలతో ఇబ్బందికరంగా మారిన కాలనీ రోడ్లు మరియు పార్క్ 3 నీ అభివృద్ధి పరిచి కాలనీ వాసుల కొరకు ఓపెన్ జిమ్ ను ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ గారిని కోరారు. కాలనీ వాసుల సమస్యలు, ఫిర్యాదుల పై స్పందించిన కార్పొరేటర్ గారు మాట్లాడుతూ, స్ట్రీట్ లైట్స్,కాలనీ లో నూతన సి సి రోడ్డు ఏర్పాటు మరియు స్థానికుల అభ్యర్థన మేరకు పార్క్ 3లో ఓపెన్ జిమ్ ఏర్పాటుకులి సంబంధిత అధికారుల తో సమీక్షించి వెంటనే అభివృద్ధి పనులపై ప్రత్యేక చర్యలు చేపడుతామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. పర్యటనలో బిజెపి



సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ డివిజన్ అధ్యక్షులు వి.నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు శివకుమార్ కాలనీ అధ్యక్షుడు ధనుంజయ, ఎం.సూర్యనారాయణ,మనోహర్ కంటి,కిషోర్,రమేష్, కాంప్లే,విశ్వనాథ్, వెంకటేశ్, రెడ్డి, రామ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య సిబ్బంది ఆరోగ్య విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి : కార్పొరేటర్ ఉప్పలపాటి



మియాపూర్,మేజర్ న్యూస్ : పారిశుద్ధ్య నిర్వహణలో సిబ్బంది సేవలు ఎనలేనివని, విధి నిర్వహణతో పాటు ఆరోగ్య పరిరక్షణ విషయంలో కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ జీహెచ్ఎంసీ కార్మికులకు సూచించారు. మంగళవారం చందానగర్ సర్కిల్ పరిధిలోని మియాపూర్ డివిజన్ లో విధులు నిర్వహిస్తున్న జీహెచ్ఎంసీ ఎంటమాలజి సిబ్బందికి పీపీఈ కిట్లను అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ జీహెచ్ఎంసీ సిబ్బంది నిరంతరం పారిశుద్ధ్య నిర్వహణ కోసం ఎంతో కృషి చేస్తున్నారని, సిబ్బంది చేస్తున్న సేవలు వెలకట్టలేనివి అన్నారు. ప్రజలు పరిశుభ్రమైన వాతావరణంలో ఆరోగ్యవంతమైన జీవితం గడిపేందుకు నిరంతరం పని చేస్తున్న కార్మికులు ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని వారికి మాస్కులు, కొబ్బరినూనె, షూస్, శానిటైజర్లతో కూడిన కిట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య సూపర్ వైజర్ లు కనకరాజు, మహేష్, ఆగమయ్య, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో సౌత్ 2025 ఫిల్మ్‌ఫేర్ గ్లామర్, స్టైల్ అవార్డ్స్

కొండాపూర్ మేజర్ న్యూస్ : సినిమా, ఫ్యాషన్ రంగాల సమ్మేళనంగా రూపొందిన ప్రతిష్టాత్మక యూజెనిక్స్ ఫిల్మ్‌ఫేర్ గ్లామర్ %aa% స్టైల్ అవార్డ్స్ - సౌత్ 2025ను ఈ నెల 9వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించనున్నట్టు ఫిల్మ్‌ఫేర్ మరియు యూజెనిక్స్ ప్రకటించాయి. ఈ వేడుక బంజారాహిల్స్‌లోని హోటల్ రెసిడెన్స్ పార్క్ హయత్‌లో జరుగనుంది.జేఈఎన్ఎల్, బీసీసీఎల్ టీవీ, డిజిటల్ నెట్‌వర్క్ డైరెక్టర్ రోహిత్ గోపాకుమార్ ఈ విషయాన్ని తెలియజేస్తూ, ఇప్పటికే ముంబై, పశ్చిమ బెంగాల్ వంటి ప్రాంతాల్లో విజయవంతంగా నిర్వహించిన అనంతరం, ఈసారి దక్షిణ భారతదేశంలో తొలిసారిగా హైదరాబాద్‌ను వేదికగా ఎంచుకున్నామని చెప్పారు.ఈ సదరన్ ఎడిషన్ ద్వారా దక్షిణ భారత సినిమాల్లో శైలి, అందం, ఫ్యాషన్‌కు గౌరవం దక్కనుందని యూజెనిక్స్ హెయిర్ సైన్సెస్ పేర్కొంది. సంస్థ చైర్మన్ వ్యవస్థాపకుడు డా. ప్రదీప్ సేతి మాట్లాడుతూ, "జుట్టు పునరుద్ధరణలో గ్లోబల్ ప్రమాణాలను ఏర్పాటు చేసిన యూజెనిక్స్, ఫిల్మ్‌ఫేర్




గ్లామర్ %aa% స్టైల్ అవార్డ్స్‌తో భాగస్వామ్యం కావడం గర్వకారణం" అన్నారు.ఫిల్మ్‌ఫేర్ హెడ్ జితేష్ పిళ్ళై మాట్లాడుతూ, "సౌత్‌కి గ్లామర్ %aa% స్టైల్ అవార్డులను తీసుకురావడం ఎంతో ఉత్సాహకరం. ఫ్యాషన్‌ను ప్రతిబింబించే ప్రదర్శన అందించేందుకు మేము సిద్ధమవుతున్నాము" అని తెలిపారు. ఈ అవార్డులు ఫ్యాషన్, గ్లామర్ ప్రపంచాల్లో తనదైన ముద్ర వేసిన ప్రముఖులను గుర్తించి సత్కరించనున్నాయి. సినిమాటిక్ స్టైల్ ఎక్సలెన్స్‌కు అంకితంగా ఉండే ఈ ప్రదర్శన, దక్షిణ భారతదేశంలో గ్లామర్‌కి కొత్త దారితీసే అద్భుతమైన ఆరంభమవుతుందని నిర్వాహకులు తెలిపారు.

## చిలకలగూడా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మ్యూజిక్ పరికరాలను అందించిన (ఈ.ఎల్. క్రియేట్ సంస్థ)

సీతాఫలమండి, మేజర్ న్యూస్: చిలకలగూడా ప్రాథమిక పాఠశాలలో ఎనేబ్లింగ్ లీడర్‌షిప్ క్రియేట్ వారు మంగళవారం రోజున సంగీతానికి సంబంధించిన పరికరాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మదన్ మోహన్ రెడ్డి, మారేడ్ పల్లి మండల ఉప పర్యవేక్షణ అధికారి డియోస్ హాజరయ్యారు. అతిథులుగా బొంకె పృథ్వీలాల్ హైదరాబాద్ లీడర్, ఆపరేషన్ మేనేజర్, పాల్ ప్రదీప్‌మ్యూజిక్ టీచర్, ధనుష్ రామ్ హాజరయ్యారు. ముఖ్య అతిథి మాట్లాడుతూ మ్యూజిక్ పరికరాలను జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని, మ్యూజిక్ తో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో ఫుట్‌బాల్ లో కూడా శిక్షణ ఇచ్చి రాష్ట్ర, జాతీయ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పాఠశాల తరుపున వారికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అయేషా అంజుం, మల్లేశ్వరి, హసినా బేగం, షాహీన్ సుల్తానా, సలేహా పాల్గొన్నారు.



## శిభూసోరన్ మరణం అణగారిన ప్రజానీకానికి తీరని లోటు

**తెలంగాణ అధ్యయన వేదిక సమన్వయ కర్త కట్టా భగవంతరెడ్డి**

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅలుపెరగని ఆదివాసి పోరాట యోధుడు జార్కండ్ ముక్తి మోర్చా వ్యవస్థాపక నాయకులు, మాజీ ముఖ్యమంత్రి, జార్ఖండ్ ఉద్యమ సూర్యుడు శిభూసోరన్ మరణం అణగారిన ప్రజానీకానికి తీరని లోటని తెలంగాణ అధ్యయక వేదిక సమన్వకర్త కట్టా భగవంతరెడ్డి అన్నారు. మంగళవారం జరిగిన సమావేశంలో అధ్యయన వేదిక సభ్యులు శిభూసోరన్ మరణం పట్ల సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా కట్టా భగవంతరెడ్డి మాట్లాడుతూ రక్షణకు పోరుచేసిన శూరుడని, తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర ఏర్పాటు ఉద్యమానికి అండందండులుగా ఉన్న పెద్దదిక్కన్నారు. 1997లో తెలంగాణ ఉద్యమ కమిటి ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ ఉద్యమానికి తన సంఘీభావాన్ని తెలిపారని, తదనంతర ఉద్యమ కాలాలలో కూడా అనేక విధాలుగా అండదండలు అందించారని గుర్తు చేశారు. వేదిక కార్యకార్యవర్గ సభ్యులు అనసూయ, మల్లయ్య, జగన్, బిజెఎమ్ రెడ్డి, బాలచందర్ తదితరులు శిభూసోరన్ సేవలను కొనియాడుతూ వారి మరణం అణగారిన వర్గాల ప్రజలకు తీరని లోటన్నారు. ఆదివాసీల సాధికారతకు ఆయన కృషి మరువలేనిదన్నారు

# 13న చలోఎల్‌బి స్టేడియం

**లిపెన్షన్ దారుల మహాగర్జనకు సభను విజయవంతం చేయాలి :**

**ఎన్.వినయ్, వీహెచ్ పీ జిల్లా అధ్యక్షుడు**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈ నెల 13న ఎల్ బి స్టేడియంలో జరిగే పెన్షన్ దారుల మహాగర్జనకు సభను విజయవంతం చేయా లని వికలాంగుల హక్కుల పోరాట సమితి (వీహెచ్ పీ) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఎన్. వినయ్ కోరారు. మంగళ వారం ఆర్ కె పురంలోని వడ్డెర బస్తిలో వృద్ధు లు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, బీడి కార్మికులు, గీత కార్మికుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వినయ్ మాట్లాడుతూ,ప్రభుత్వాలు మారు తున్నా, చేయూత పెన్షన్ దారుల బ్రతుకులు మారడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే , వెంట నే పెన్షన్స్ పెంచి ఇస్తామని నాడు ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి హామీనిచ్చారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా పెన్షన్స్ పైన మాట్లాడక పోవడం శోచనీయమన్నారు. నూతనంగా పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకొని గత 5 సంవ త్సరాల నుండి ఎదురు చేస్తున్న వారికి వెంట నే పెన్షన్స్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 13న మందక్రిష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎల్ బీ స్టేడియంలో నిర్వహిం చనున్న పెన్షన్ దారుల మహాగర్జన సభకు లక్షలాదిగా తరలి రావాలని వినయ్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్ని, లక్ష్మిన ర్సమ్మ, పోచమ్మ, ఎల్లు బాయి, రాజమ్మ, బుజ్జి, సునీత తదితరులు పాల్గొన్నారు

# తాగునీటి సరఫరాలో అంతరాయం

హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):జలమండలి పరిధిలోని లింగంపల్లి నుండి సనత్‌నగర్ రిజర్వాయర్ వరకు నీటి సరఫరా చేసే 1143/700 ఎంఎం డయా, 1050/600 ఎంఎం డయా పైపులైన్ కు జంక్షన్ పనులు చేపట్టనున్నారు. ఆగస్టు 6వ తేదీ బుధవారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 10 గంటల వరకు ఈ పనులు జరుగుతాయి.

కావున ఈ 16 గంటలు కొంద పేర్కొన్న ప్రాంతాల్లో పలు చోట్ల తాగునీటి సరఫరాలో అంతరాయం, కొన్ని చోట్ల లో-ప్రెజర్ తో నీటి సరఫరా జరుగుతుంది.

**అంతరాయం ఏర్పడే ప్రాంతాలు:**

ఓ అండ్ ఎం డివిజన్-%×శ%: రాజీవ్ గాంధీ నగర్, ఎన్‌టిఆర్ నగర్, శ్రీశ్రీ నగర్, ప్రశాంత్ నగర్, దీన్దయాల్ నగర్, జింకలవాడ , ప్రభాకర్ రెడ్డి నగర్, సమతానగర్, వెంకటేశ్వర నగర్, కార్మిక నగర్, శివ శంకర్ నగర్, ఎల్‌బిఎస్ నగర్, ఫతే నగర్, చరబండ రాజు కాలనీ, బాలానగర్, జనతా నగర్, చైతన్య బస్తీ, వడ్డార్ బస్తీ, ఎరుకల్ బస్తీ, శాస్త్రి మార్గం, జిల్లా బస్తీ, శ్రీరాం కాలనీ, 15వ ఫేజ్, కైత్లాపూర్, రాఘవేంద్ర కాలనీ, హనుమాన్ చౌక్, యాదవ్ బస్తీ, హెచ్‌పి రోడ్, భవానీ నగర్, సర్దార్ పటేల్ నగర్, గుడ్ షేడ్ రోడ్, జేపి నగర్ ఈ ఈడబ్ల్యూఎస్, ఎం ఐ జి హెచ్, ఎల్‌ఐసి సత్య సాయి నగర్ఓ అండ్ ఎం డివిజన్-6: డివిన్వి కాలనీ, అశోక్ కాలనీ, అల్లాద్దిన్ కోటి, బిజెఆర్ నగర్, రేణుకా నగర్, సుప్రభాత్ నగర్, నీమ్‌కర్ నగర్ కావున అంతరాయం ఏర్పడనున్న ప్రాంతాల్లోని వినియోగదారులు నీటిని పొదుపుగా వాడుకోగలరని కోరడమైనది.

# నవతరానికి దీపిక విలీనం - విభజన పుస్తకం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సీనియర్ సంపాదకులు ఇనగంటి వెంకట్రావు రాసిన విలీనం-విభజన మన ముఖ్యమంత్రులు పుస్తకాన్ని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తన చేతుల మీదుగా ఆవిష్కరించారు. మంగళవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, పుస్తక రచయిత ఇనగంటి వెంకట్రావు, సీనియర్ జర్నలిస్టులు కట్టా శేఖర్ రెడ్డి, బండారు శ్రీనివాస్ తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలను తెలిపారు. ఈ సందర్భంగా ముప్పవరపు వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. నవతరానికి దీపిక ఈ పుస్తకం అని అన్నారు. రాజకీయాలను ప్రభావితం చేసిన వ్యక్తులు పుస్తకములో ఉన్నారని తెలిపారు.

### ఆవిష్కరించిన ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు

పుస్తకాన్ని తప్పకుండా చదవాలని సూచించారు.పత్రిక సమాజానికి దర్పణం లాంటిది... సమాజంలో ఎం జరుగుతుందో ప్రజలకు చెప్పాలని అన్నారు.భాష విషయంలో రాజకీయ నాయకులు చాలా హుందాగా ప్రవర్తించాలని కోరారు. చాలా మంది జర్నలిస్టులు కొత్తగా యూట్యూబ్ లో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు, పాత్రికేయంలో భాష చాలా ముఖ్యమని తెలిపారు. భాష విషయంలో నాయకుల తీరు మారాలి. మాతృభాషలో ఇంగ్లీషు పదాలు చెప్పించడం మానాలని హితోపదేశం చేశారు. తెలుగు భాషను కాపాడుకోవాలని కోరారు.తన జీవితంలో రెండు పర్యాయాలు కంటతడి పెట్టానని ఉద్వేగంతో అన్నారు.ఒకటి చిన్నతనంలో తన తల్లి మరణం, రెండోది గుర్తింపునిచ్చిన పార్టీని వదలడం అని గుర్తు చేసుకున్నారు. ఉప రాష్ట్రపతిగా రిటైర్డ్ అయ్యాక యువత కోసం రాజకీయాలు మాట్లాడుతున్నానని అన్నారు. మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. వెంకట్రావు ఒక తరం జర్నలిస్టులకు స్ఫూర్తి అని అన్నారు. వెంకయ్య నాయుడు అనేక పదవులు చేపట్టి వాటికి వన్నె తెచ్చారని కొనియాడారు. నాటి అసెంబ్లీ సమావేశాల్లో జైపాల్ రెడ్డి, వెంకయ్య నాయుడు వాగ్దాటితో ప్రత్యర్థులను తికమక పెట్టే వారిని అన్నారు. దీనిని పుస్తకం అనేకంటే మంచి నవల అని చెప్పొచ్చని పేర్కొన్నారు.

## 10 శాతం రిజర్వేషన్లను ముస్లింలకు కట్టబెట్టడానికి కాంగ్రెస్ కుట్ర : బీజేపీ మేకల సారంగపాణి

సీతాఫలమండి, మేజర్ న్యూస్: బీసీలపై కపట ప్రేమ చూపిస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్ 10 శాతం ముస్లింలకు రిజర్వేషన్ కట్టబెట్టడానికి కుట్ర చేస్తున్నారని సికింద్రాబాద్ బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి అన్నారు. నిజంగా బీసీల మీద ప్రేమ ఉంటే కామారెడ్డి డిక్లరేషన్‌లో ప్రకటించిన విధంగా 42 శాతం బీసీలకే రిజర్వేషన్ ఇవ్వాలని మేకల సారంగపాణి డిమాండ్ చేశారు. జనాభా దామాషా ప్రకారం రాష్ట్ర మంత్రివర్గంలో బీసీలకు రావలసిన మంత్రి పదవులు కూడా ఓసీలకిచ్చి తన నిజ స్వారూపాన్ని చాటుకున్నాడని, రేవంత్ రెడ్డి ఇప్పటికైనా తప్పు తెలుసుకొని పెండింగ్‌లో ఉన్న మంత్రి పదవులను బీసీలకు ఇవ్వాలని సారంగపాణి తెలిపారు. బీసీలకు సంవత్సరానికి 20 వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్లు బడ్జెట్ కేటాయించాలని మేకల సారంగ పాణి డిమాండ్ చేసారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కచ్చితంగా 42 శాతం బీసీలకు కేటాయిస్తామని అందులో ముస్లింలను చేర్చమని రెవంత్ రెడ్డి బహిరంగంగా ప్రకటించాలని మేకల సారంగపాణి కోరారు. అలాగే నామినేటెడ్‌పదవులలో కూడా ఖచ్చితంగా బీసీలకు అవకాశాలు కల్పించాలని మేలక సారంగపాణి డిమాండ్ చేశారు. ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోడీ గారు ఇప్పటికే బీజేపీ అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రి చేస్తానని బహిరంగంగా ప్రకటించారని కచ్చితంగా తెలంగాణ రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా బీజేపీ విజయం సాధిస్తుందని ఇప్పటికే పెద్ద సంఖ్యలో ప్రజలు బీజేపీకి మద్దతు పలుకుతున్నారని సారంగపాణి



తెలిపారు. ప్రజల్లో పెరుగుతున్న కాంగ్రెస్ వ్యతిరేకతను పక్కదారులు పట్టించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బీసీల రిజర్వేషన్ అని బీజేపీ అడ్డుకుంటుందని పసలేని అరోపణలు చేస్తుంది. ఇచ్చిన హామీలు పూర్తిగా విఫలమైన రేవంత్ రెడ్డి ప్రభుత్వ మొసలి కన్నీరు కారుస్తుందని తెలిపారు. కాంగ్రెస్ అసలు రంగు ప్రజలు అర్థం చేసుకున్నారని త్వరలోనే వారికి బుద్ధి చెబుతామని మేకల సారంగపాణి హెచ్చరించారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు కన్నబిమార్, ప్రకాష్ గౌడ్, అంబాల రాజేశ్వర రావు, వర్మ, హనుమంతు ముదిరాజ్, ఈ.ఎల్. ప్రతాప్ కుమార్, దేవుడు కుమార్, రాజేష్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎస్ఈలో డాక్టర్ సుధారాణికి పీహెచ్‌డీ



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సీఎస్ఈ) విభాగం పరిశోధక విద్యార్థిని సీహెచ్. సుధారాణి డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'సమగ్ర చొరబాటు గుర్తింపు వ్యవస్థ ఫ్రేమ్ వర్క్ కోసం అధునాతన ఆప్టిమైజేషన్ అల్గారిథమ్ లు, మెషిన్ లెర్నింగ్ టెక్నిక్ ల రూపకల్పన'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. కృత్రిమ మేధస్సును ఉపయోగించి నెట్ వర్క్ భద్రతను మెరుగుపరచడంలో గణనీయమైన సహకారాన్ని అందించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ సీఎస్ఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి. యుగంధర్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ సుధారాణి మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్, అడ్వాన్స్ డ్ ఆప్టిమైజేషన్ టెక్నిక్ లను సమగ్రపరచడం ద్వారా అనామలీ-ఆధారిత నెట్ వర్క్ ఇంట్రూషన్ డిటెక్షన్ సిస్టమ్ లను మెరుగు పర చడానికి నూతన పద్ధతులను అభివృద్ధి చేసినట్టు తెలిపారు. 1.ఏఈ-ఎస్వీఎం-గోవా మోడల్: గతంలో తెలియని దాడులను సమర్థవంతంగా గుర్తిం చడానికి ఆటోఎన్ కోడర్లు, సపోర్ట్ వెక్టర్ మెషీన్లు, గ్రాస్ షాపర్ ఆప్టి మైజేషన్ అల్గారిథమ్ లను కలిపే వినూత్న హైబ్రీడ్ మోడల్.2. బీఎఫ్వో-ఆర్ఎఫ్ ఆప్టిమైజేషన్ టెక్నిక్: డాస్, ప్రోబ్, యూ2ఆర్, ఆర్2ఎల్ వంటి బహుళ దాడి రకాలను గుర్తించడానికి శక్తివంతమైన ఫీచర్ ఎంపిక, వర్గీకరణ విధానం, మెరుగైన గుర్తింపు ఖచ్చితత్వాన్ని నిర్ధారిస్తుంది.3. రెగ్యులరైజ్డ్ ఎల్ఎస్ టీఎం వర్గీకరణ: సమర్థవంతమైన, నమ్మదగిన చొరబాటు గుర్తింపు కోసం ఆప్టిమైజ్ చేసిన ఫీచర్ ఎంపిక, హైపర్ పారామీటర్ ట్యూనింగును ఉపయోగించే అధు నాతన లోతైన అభ్యాస ఫ్రేమ్ వర్క్.ఆధునిక నెట్ వర్క్ వాతావరణాలకు బలమైన సైబర్ భద్రతా ప్రమాణాలను నిర్ధారిస్తాయని వివరించారు. గీతం హైద రాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీ ఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, అసో సియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్. సీతారామయ్య, సీఎస్ఈ విభా గాధిపతి ప్రొఫె సర్ షేక్ మహబూబ్ బాషా, పలు విభాగాల అధిపతులు, అధ్యా పకులు, సిబ్బం ది తదితరులు డాక్టర్ సుధారాణిని ప్రశంసించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## భారత ఫుట్‌బాల్ సమాఖ్య-ఫిఫా అకాడమీకి ఎంపికైన ఏకైక తెలంగాణ విద్యార్థి రుద్రాక్ష్ బన్సాల్



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : సన్‌సిటీ గ్లెండేల్ అకాడమీలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి రుద్రాక్ష్ బన్సాల్, దేశవ్యాప్తంగా జరిగిన పలు ఎంపిక దశల్లో ప్రతిభను చాటుతూ, ఒడిశా రాష్ట్రం, భువనేశ్వర్‌లోని భారత ఫుట్‌బాల్ సమాఖ్య అంతర్జాతీయ ఫుట్‌బాల్ సమాఖ్య అకాడమీకి ఎంపికయ్యాడు. దేశంలోని వందలాది మంది యువ ఫుట్‌బాల్ ఆటగాళ్ల మధ్య విజయం సాధించి, తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపికైన ఏకైక విద్యార్థిగా రుద్రాక్ష్ నిలవడం గర్వకారణం. భారత ఫుట్‌బాల్ సమాఖ్య-అంతర్జాతీయ ఫుట్‌బాల్ సమాఖ్య సంయుక్తంగా ప్రారంభించిన గోల్ ప్రాజెక్ట్ క్రింద నెలకొల్పిన ఈ ప్రతిష్టాత్మక అకాడమీ, భారతదేశపు అత్యుత్తమ యువ ఫుట్‌బాల్ ప్రతిభను గుర్తించి, ప్రపంచ స్థాయి ఆటగాళ్లుగా తీర్చిదిద్దే లక్ష్యంతో పని చేస్తోంది. భవిష్యత్తులో ఫిఫా వరల్డ్ కప్ వంటి అంతర్జాతీయ టోర్నీల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించే ఆటగాళ్లకు ఇది మౌలిక పునాది. ఈ సందర్భంగా గ్లెండేల్ స్కూల్స్ ఇండియా డైరెక్టర్ మినూ సలూజా స్పందిస్తూ, "రుద్రాక్ష్‌కు ఈ అవకాశాన్ని అందించడం అతని కృషి, క్రమశిక్షణ, ఆటపై ఉన్న అభిరుచి ప్రతిబింబం. ఇది వ్యక్తిగత గౌరవం మాత్రమే కాదు, గ్లెండేల్ తరఫున ఇదొక గొప్ప గర్వకారణం. ఇప్పటికే జర్మనీలోని ఎఫ్ సి బాయెర్న్ మ్యూనిచ్ ఫుట్‌బాల్ క్లబ్‌తో అనుబంధం కలిగిన మా మాజీ విద్యార్థి శాలియంత్ రెడ్డి మాదిరిగా, రుద్రాక్ష్ కూడా అంతర్జాతీయ స్థాయిలో గ్లెండేల్ విద్యార్థుల ప్రతిభను ప్రదర్శిస్తున్నాడు. విద్యతోపాటు క్రీడలు, సంస్కారం, నాయకత్వ లక్షణాలు కలగ లిపిన సమగ్ర అభివృద్ధికి మేము కట్టుబడి ఉన్నాం." తన స్పందనలో రుద్రాక్ష్ బన్సాల్ మాట్లాడుతూ "భారత ఫుట్‌బాల్ సమాఖ్య-ఫిఫా అకాడమీకి ఎంపిక కావడం నా చిన్ననాటి కల. దేశవ్యాప్తంగా ఎంపికైన 19 మందిలో ఒకడిగా నిల వడం గొప్ప గౌరవం. ఈ ప్రయాణం సులభమైనది కాదు. ఎన్నో ఒడి దు డుకుల తర్వాత ఈ స్థాయికి చేరుకున్నాను. నా కోచ్‌లు, మెంటర్‌లు, గ్లెండేల్ స్కూల్ నాకు నమ్మకం పెట్టి ఈ దిశగా నడిపించారు. ఇది ప్రారంభం మాత్రమే. భవిష్యత్తులో దేశానికి ప్రాతినిధ్యం వహించాలనే సంకల్పంతో ముందు కెళ్తు న్నాను."ఈ విజయం ద్వారా రుద్రాక్ష్ తన ప్రతిభను నిరూపించడమే కాకుండా, గ్లెండేల్ అకాడమీలో ప్రోత్సహించే సమగ్ర విద్యా విధానానికి జీవంత సాక్షిగా నిలి చాడు. చదువు, విలువలు, క్రీడాస్ఫూర్తి, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలను సమపాళ్లలో మేళవించి విద్యార్థులను భవిష్యత్తు నాయకులుగా తీర్చిదిద్దే ప్రయత్నం గ్లెండేల్ స్కూల్స్‌ది.

మహమ్మద్ క్యాప్ మార్ట్ ఆధ్వర్యంలో...

## టీమ్ ఇండియా విజయోత్సవ సంబరాలు

### మహమ్మద్ సిరాజ్ ఫోటోకు స్వీట్లు తినిపించిన అభిమానులు




చార్మినార్, మేజర్ న్యూస్:ది ఓవల్‌లో టీమ్ ఇండియా సాధించిన ఘన విజయం నేపథ్యంలో హైదరాబాద్‌లోని ఓల్డ్ సిటీలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. పాతబస్తీ మదీనా సర్కిల్‌లోని మొహమ్మద్ క్యాప్ మార్ట్‌లో, క్రికెట్ అభిమానులు భారత జెండాలు చేతబట్టి లికెప్టెన్ శుభ్‌మాన్ గిల్‌లి, లియశస్వి జైస్వాల్‌లి, లిప్రసిద్ధ కృష్ణలి లిరిషబ్ పంత్‌లి వంటి స్టార్ ఆటగాళ్ల ఫోటోలతో బొమ్మలతో ప్రదర్శన నిర్వహించి క్రికెట్ పట్ల తమకున్న అభిమానాని వారు చాటుకొన్నారు. అదే సందర్భంలో హైదరాబాద్ కు గర్వకారణంగా నిలిచి, ఇటీవల డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గా సత్కరించబడిన మహ్మద్ సిరాజ్ కు కూడా వారు తమ వందనాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ సిరాజ్ ఫోటోకు ఒక యువ అభిమాని స్వీట్లు తినిపించడం అక్కడి సందర్శకులకు ఆకర్షించింది. ఇలా ఫాస్ట్ బౌలర్ అయినా మహమ్మద్ సిరాజ్ పట్ల స్థానికులు అభిమానులు తమ గాఢమైన ప్రేమను వ్యక్తంచేశారు. హైదరాబాద్ గల్లీస్ నుండి క్రికెట్ వరకు తమ హీరో ప్రయాణాన్ని జరుపుకుంటూ ఓల్డ్ సిటీ వీధుల గుండా జెండాలు ఎగరవేసి నినాదాలు చేశారు.

## సమస్యలు పరిష్కరించిన కార్పొరేటర్ శ్రవణ్‌కు కృతజ్ఞతలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని మారుతీనగర్ కాలనీలో నెలకున్న సమస్యలను పరిష్కరించినందుకు మంగళవారం కాలనీ వాసులు కార్పొరేటర్ శ్రవణ్ ను శివపురి లోని తన కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ తమ కాలనీ లోని ప్రభుత్వ స్థలాలను పరిరక్షించి అభివృ ద్ధి చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేసారు.అదే విధంగా కాలనీలో బోరెవెల్స్ రిపేర్, వీధి దీపాల మరమ్మత్తులు, కరెంటు పోల్స్ సమ స్యలను పరిష్కరించారని వారు తెలిపారు. కాలనీలో మంచి నీటి లో ప్రెషర్ సమస్యను పరిష్కరించాలని కోరగా, సంబంధిత జల మండలి అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని కార్పొరేటర్ శ్రవణ్ హామీని చ్చారు. ఈ కార్యక్రమం లో కాలనీ ప్రధాన కార్యదర్శి హరినాథ్ గౌడ్, జైకృష్ణ, ఆనంద్, శ్రవణ్, మహేందర్, బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్‌ను పేదలు సద్వినియోగం చేసుకోవాలి : వెంకటేష్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : సీఎం ఆర్ ఎఫ్ పేదలు సద్వినియోగం చేసుకోవాలని మల్కాజిగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రెసిడెంట్ వెంకటేష్ యాదవ్ సూచించారు. మంగళ వారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సహకారంతో గౌతంనగర్ 141 డివిజన్ పరిధిలోని మీర్జాల గూడ వీణాపాణి నగర్ కు చెందిన సాయికిరణ్ కి మంజూరైన సీఎం రిలీ ఫ్ ఫండ్ 60 వేల రూపాయలు చెక్ ను వెంక టేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులతో కలిసి లబ్ధిదారుని కుటుంబీకులకు పంపిణి చేశారు. అనంతరం వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ ...కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని అన్నారు.పేదలకు ఏ కష్టం వచ్చిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఎల్లప్పు డూ అండగా ఉంటారని చెప్పారు. సీఎంఆ ర్ఎఫ్ అనేది ఆర్థిక భరోసా అన్నారు. అనా రోగ్యంతో బాధపడుతున్న పేదలు మెరుగైన వైద్య చికిత్స పొందడానికి ఇది ఉపయోగ పడుతుందని దీనిని వినియోగించు కోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు వైనాల ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామచందర్, పివి సత్యనారాయణ, సనాది శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

### కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి




చందానగర్,మేజర్ న్యూస్ : వానాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటిస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి,చందానగర్ సర్కిల్ ఉప కమిషనర్ శశికళ అన్నారు.మంగళవారం డీసీ శశికళ , శానిటేషన్ ఎంటామాలజీ అధికారులతో కలిసి కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాన్‌సూన్ శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు.రోడ్లపై,ఇళ్ల ముందు చెత్త వేయకుండా, స్వచ్ఛ పారిశుధ్య ఆటోలలో చెత్తను వేయాలని ప్రజలను కోరారు.పారిశుద్ధ్య కార్మికులు విధులకు రాకపోతే లేదా ఏమైనా సమస్యలు ఎదురైతే వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని తెలిపారు..చెత్త పేరుకుపోతే జిహెచ్ఎంసీ ఆన్‌లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేస్తే తక్షణమే చర్యలు తీసుకుంటారని వెల్లడించారు.ప్రజల సహకారంతోనే పరిశుభ్రమైన సమాజాన్ని నిర్మించగలమని అన్నారు..స్వచ్ఛ హైదరాబాద్ కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.అనంతరం పారిశుధ్య సిబ్బంది పడే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వారికి అన్నివిధాలుగా ఉపయోగపడే విధంగా సబ్బులు, నూనె, శానిటైజర్, మాస్కులు, టోపీలు, గ్లౌజులు మొదలైన వస్తువులతో కూడిన వ్యక్తిగత రక్షణ పరికరాలతో కూడిన కిట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రఘునాథ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రవిందర్ రావు, లక్ష్మీనారాయణ గౌడ్,అక్బర్ ఖాన్,యూసుఫ్ ఖాన్ కాలనీ నరేంద్ర భళ్లా స్థానిక నాయకులు శానిటేషన్ అధికారులు రవి కుమార్ ఏసిపి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

## రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవత్‌రెడ్డి దూరదృష్టి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజలకు నేరుగా ఉపయోగ పడే సంక్షేమ పథకాలు వేగంగా అమలవుతున్నాయన్నారు. ఎల్బీనగర్ కు చెందిన మధుకర్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 60 వేల రూపాయల చెక్కును కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మల్‌రెడ్డి రాంరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తీవ్ర ఆరోగ్య సమస్యలతో బాదపడుతున్న పేద ప్రజలకు ప్రభుత్వం ఆదరణగా నిలుస్తోందన్నారు. ఈ సహాయం మధుకర్ కుటుంబానికి కొంత మేరకు ఉపశమనం కలిగిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మధుకర్ కుటుంబ సభ్యులు మల్‌రెడ్డి రాంరెడ్డికి



కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటి డైరెక్టర్ పన్యాల జైపాల్‌రెడ్డి, మదుకర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా పలహార బండి ఊరేగింపు

### పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ లోని లింగంపల్లి కమిటీ ఆధ్వర్యంలో శ్రావణమాస బోనాల పండుగ సందర్భంగా నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపులో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కార్పొరేటర్ రాగం ను విలేజ్ కమిటీ వారు శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం మాట్లాడుతూ..అంగ రంగ వైభవంగా అమ్మవారి ఫలహారం బండి ఊరేగింపు నిర్వహించుకోవడం సంతోషకరమని తెలిపారు.ఊరేగింపును కుల మతాలకు అతీతంగా జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో %బూాఎణజ% ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, గౌరవ అధ్యక్షులు సోమయ్య యాదవ్, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, కమిటీ జనరల్ సెక్రటరీ దేవులపల్లి శ్రీనివాస్, పాశం రాజు, గౌరవ అధ్యక్షుడు మేకల కృష్ణ, ప్రణయ్ ముదిరాజ్, బుయ్య మల్లేష్ గౌడ్, శ్రీనివాస్, సూర్య రాథోడ్, పిల్లి అనిల్, రవి, నవీన్ గౌడ్, విలేజ్ కమిటీ మెంబర్స్, స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే గాంధీ



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : హఫీజ్ పేట్ డివిజన్ చెందిన లోకం గోపీనాథ్ వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా వారికి మంజూరైన రూ.60,000/- అరవై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును బాధిత కుటుంబానికి మంగళవారం ఎమ్మెల్యే గాంధీ వివేకానంద నగర్ లోని ఆయన కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు గొప్ప వరం, ప్రజాక్షేమం ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, సీఎం రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని అన్నారు. ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు మారబోయిన రాజు యాదవ్,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, జిల్లా గణేష్,ఎండి ఇబ్రహీం, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


# చైతన్యనగర్‌లో మన్సూన్ శానిటేషన్ స్పెషల్ డ్రైవ్

### పాల్గొన్న డి.సి వంశీక్రిష్ణ, కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని చైతన్యనగర్‌లో నిర్వహించిన మన్సూన్ శానిటేషన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో జిహెచ్ఎమ్‌సి డిప్యూటీ కమీషనర్ వంశీకృష్ణ, స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ కాలనీలలో సమస్యలను పరిష్కరించడంతో పాటు పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించేందుకు మాన్సూన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం ఇఇ రమేష్ బాబు, శానిటేషన్ డిఈ నీలిమ, ఎఇ రవీందర్‌రెడ్డి, గోపాలక్రిష్ణ, కాలనీ అధ్యక్షుడు జలందర్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, సంజీవరెడ్డి, వెంకట్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, నరసింహారెడ్డి,క్రాంతిరెడ్డి, శానిటేషన్ ఎస్ఎస్ అజీమొద్దిన్, జవాన్ యాదయ్య త దితరులు పాల్గొన్నారు.

# కటికరెడ్డి అరవింద్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన అనంతవేణినగర్ కాలనీ వాసులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని అనంతవేణి నగర్ కాలనీ వాసులు మంగళవారం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవి ంద్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి కాలనీ అభివృద్ధికి సహకరించాలని కోరా రు. ఈ సందర్భంగా కాలనీకి నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన అశోక్‌కు అరవిం ద్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో కాలనీ మాజీ అధ్యక్షుడు రాపోలు తిరు మలేష్, లక్ష్మినారాయణ, రాజేష్, శ్రీధర్, సురేష్, కాశి తదితరులు ఉన్నారు.

# ప్రారంభమైన పవిత్రోత్సవాలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు మంగళవారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు పవిత్ర ప్రతిష్ట నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారిని పవిత్ర మండపంలోని యాగశాలకు వంచేపుచేశారు. అక్కడ హెూమాలు తదితర వైదిక కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం సంపంగి ప్రాకారంలో వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. ఈ సందర్భంగా వేద పండితులు పంచసూక్తాలను పరించారు. ఆ తర్వాత పవిత్ర ప్రతిష్ట జరిగింది. మధ్యాహ్నం స్వామి, అమ్మవార్లకు విశేష సమర్పణ చేశారు.

# పాటల సింధు..!!



సింధు కళా సంధ్య ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి జరిగింది.ఓంకార్ రాజు వంశీ రవి కోటేశ్వర్ రావు వేణు పాల్గొన్నారు.మ్యూజిక్ థె ర పీ లా పాటలు ఉన్నాయని నేడు ఆన్లైన్ లైవ్ ప్రేక్షకులే నని వంశీ రామరాజు పేర్కొన్నారు రవి సంస్థ కన్వీనర్ ఆధ్వర్యంలో ఈ కార్య క్రమం త్యాగరాయ గానసభలోజరిగింది..: **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# అత్యుత్తమ పోషకాహారం 'తల్లి పాలు'తో శిశువుకు ఆరోగ్యం

### - ఈ పాలతో రోగనిరోధక శక్తి పెరుగుదల: అపోలో క్రెడిల్ & చిల్డ్రన్స్ హాస్పిటల్ డాక్టర్ జాస్మిన్ రథ్



**Dr Jasmin Rath**
Senior Consultant Obstetrics & Gynecology,
Laparoscopic & Robotic Surgeon,
Apollo Cradle & Children's Hospital, Kondapur.

హైదరాబాద్, మేజర్ న్యూస్ : తల్లిపాలు శిశువుకు ఆరోగ్యకరమని అపోలో క్రెడిల్ %� చిల్డ్రన్స్ హాస్పిటల్ (కొండాపూర్) సీనియర్ కన్సల్టెంట్ - ప్రసూతి %ఆ% గైనకాలజీ, లాప్రోస్కోపీ, రోబోటిక్ సర్జన్ డాక్టర్ జాస్మిన్ రథ్ తెలిపారు. ఇది ప్రకృతి సిద్ధమైన ప్రక్రియ అన్నారు. ఇది అత్యుత్తమ పోషకాహారమన్నారు. శిశువులలో రోగనిరోధక శక్తిని పెంచుతుందన్నారు. ఇది ఒక సహజమైన ప్రక్రియ అయినా, అనేక సవాళ్లతో కూడి ఉంటుందన్నారు. ఈ ప్రయాణం తల్లుల్లో ఆందోళన, అనిశ్చితి భావాలు కలిగించవచ్చన్నారు. అయితే, ఈ సవాళ్లను అర్థం చేసుకోవడం ద్వారా ఈ ప్రయాణాన్ని సాఫీగా మార్చవచ్చన్నారు. తల్లులు అనేక శారీరక సమస్యలను ఎదుర్కొంటారన్నారు. వీటిలో నొప్పి, పగిలిన నిప్పిల్స్ ముఖ్యమైనవన్నారు. బిడ్డకు సరైన రీతిలో పాలు పట్టకపోవడం, పొరపాటు భంగిమ కారణంగా కలుగుతాయన్నారు. ఈ నొప్పులు తల్లిని ఒత్తిడికి గురి చేస్తాయన్నారు. పాలు పట్టడం ఆపేయాలన్న కఠిన నిర్ణయానికి దారి తీయవచ్చన్నారు. తల్లిపాలు అధికంగా ఉత్పత్తి కావడం వల్ల చనువులు గట్టిగా మారుతాయన్నారు. ఇది నొప్పిని కలిగిస్తుందన్నారు. సాధారణంగా శిశువు పుట్టిన మొదటి వారంలో జరుగుతుందన్నారు. ఇది తల్లి శరీరం బిడ్డ అవసరాలకు అనుగుణంగా మార్చుకుంటున్న సమయం అన్నారు. ఈ సమయంలో పాల నాళాల మూసుకుపోవడంతో మాస్టైటిస్ అనే పరిస్థితికి దారి తీస్తుందన్నారు. ఇది తీవ్రమైన నొప్పిని కలిగిస్తుందన్నారు.

తల్లిపాలు తక్కువగా ఉత్పత్తి కావడం కూడా ఒక సమస్యగా కనిపిస్తుందన్నారు. బిడ్డలు తరచూ పాలు కోరుతూ ఉండటంతో చాలా మంది తల్లులు తాము సరిపడా పాలు పట్టడం లేదేమోనన్న ఆందోళనకు గురవుతారన్నారు. నిజానికి అధిక శాతం తల్లులు బిడ్డకు సరిపడా పాలు ఉత్పత్తి చేస్తారన్నారు. కానీ కంటికి కనిపించకపోవడం వల్ల అనవసర సందేహాలకు తావిస్తారన్నారు. ఈ భయాలు, అనుమానాలు తల్లి మనోబలాన్ని దెబ్బ తీస్తాయన్నారు. శిశువులు తరచూ పాలు తాగడాన్ని 'క్లస్టర్ ఫీడింగ్' అంటారన్నారు. ఇది తల్లికి శారీరకంగా మానసికంగా చాలా తలనొప్పిగా మారుతుందన్నారు. ఇది తల్లికి తాను తక్కువ పాలు ఉత్పత్తి చేస్తున్నానేమో అన్న భావనను పెంచుతుందన్నారు. శిశువులు పాలు తాగడంలో ఇబ్బంది పడవచ్చన్నారు. ముఖ్యంగా శిశువులకు జిహ్వ కండరాల సమస్య ఉన్నప్పుడు, తల్లికి నిప్పిల్స్ ముడుచుకున్నప్పుడు జరుగుతుందన్నారు. ఈ రకమైన ఇబ్బందులు శిశువు పాలు తాగడానికి ఇబ్బందిగా ఉంటాయన్నారు. తద్వారా శిశువుకు తల్లి పాలు తక్కువ అవుతాయన్నారు. ఇది శిశువు బరువుపై ప్రభావం చూపుతుందన్నారు. ఇది తల్లీ, బిడ్డకు నిరుత్సాహాన్ని కలిగిస్తుందని తెలిపారు.

ఇతర సమస్యల్లో త్రష్ (నిప్పిల్స్‌పై ఏర్పడే ఫంగల్ ఇన్ఫెక్షన్), నర్సింగ్ స్ట్రైక్ (అకస్మాత్తుగా పాలు మానేయడం) కూడా ఉన్నాయన్నారు. కొన్ని వారాలు, నెలలు పాలు తాగిన శిశువు అకస్మాత్తుగా పాలు తాగడం మానేయడం జరుగుతుందన్నారు. ఇది తల్లిని మానసికంగా ఆందోళనకు గురి చేస్తుందన్నారు. శారీరక ఇబ్బందులతో పాటు ఈ తల్లిపాలు సమస్య భావోద్వేగానికి గురి చేస్తుందన్నారు. తల్లి గుండెల్లో అపరాధ భావం, తల్లిగా విఫలం అయ్యానన్న భావనను కలిగించవచ్చన్నారు. నిద్రలేమి, స్నేహితులు, బంధువులు ఇచ్చే సలహాలు ఒత్తిడిని మరింత పెంచుతాయని పేర్కొన్నారు. ఈ తల్లిపాలు గురించి ఉన్న నమ్మకాలు తల్లులను నిరాశకు గురి చేస్తాయన్నారు. తప్పనిసరిగా తల్లిపాలు మాత్రమే పట్టాలన్న భావన ఒత్తిడిని మరింత పెంచుతుందన్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. తల్లి పాలు పట్టే ప్రారంభ దశలో సకాలంలో సహాయం అందించడం చాలా కీలకమన్నారు.

## పెగాసిస్టమ్స్, యూఈఎం కోల్‌కతా ఆధ్వర్యంలో డిజిటల్ టెక్నాలజీలో దేశ నిర్మాణానికి టాలెంట్ ప్రోగ్రాం ప్రారంభం

### - భారతదేశంలో పెగా సర్టిఫికేషన్ ఉన్న ప్రొఫెషనల్స్‌ను ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉన్న నిపుణులుగా తీర్చిదిద్దడం లక్ష్యం

### - ఈ ఒప్పందంతో విద్యా వ్యవస్థతో పెగా అనుబంధం మరింత బలోపేతం

హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఇంజనీరింగ్ విద్యలో డిజిటల్ నైపుణ్యాన్ని నేరుగా అందించడం లక్ష్యంగా పెగాసిస్టమ్స్, కోల్‌కతాలోని యూనివర్సిటీ ఆఫ్ ఇంజనీరింగ్ %ఆ% మేనేజ్‌మెంట్ (యూఈఎం)తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా నాలుగేళ్ల అకడమిక్ ప్రోగ్రామ్ ప్రారంభించాయి. ఇది భారతదేశంలో అంతర్జాతీయంగా డిమాండ్ ఉన్న పెగా సర్టిఫైడ్ ప్రొఫెషనల్స్ తయారీకి పెగా తీసుకున్న సంకల్పాన్ని బలోపేతం చేస్తుంది. 'గ్రాడ్యుయేషన్ విత్ డిజిటల్ స్కిల్స్' ప్రోగ్రామ్‌లో భాగంగా యూఈఎం విద్యార్థులకు పెగా సిస్టమ్స్ ఆధునిక ఎంటర్‌ప్రైజ్ ఏఐ, వర్క్‌ఫ్లో ఆటోమేషన్ టెక్నాలజీలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. వీరు పీసీఎస్ఏ (పెగా సర్టిఫైడ్ సిస్టమ్ ఆర్కిటెక్ట్), పీసీఎస్ఎస్ఏ (సీనియర్ సిస్టమ్ ఆర్కిటెక్ట్) వంటి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన సర్టిఫికేషన్లు పొందుతారు. పెగా సర్టిఫైడ్ ప్రొఫెషనల్స్‌కు ప్రపంచవ్యాప్తంగా అధిక డిమాండ్ ఉంది. ఈ నేపథ్యంలో ఈ సర్టిఫికేషన్లు విద్యార్థుల ఉద్యోగావకాశాలను మెరుగుపరచడంలో కీలకపాత్ర పోషించనున్నాయి.

ఈ ప్రోగ్రామ్‌లో ప్రతి సంవత్సరం 100 నుంచి 120 మంది విద్యార్థులను చేర్చుకుంటారు. నాలుగేళ్ల పాటు 16 క్రెడిట్‌లతో కూడిన సమగ్ర కోర్సును అందించనున్నారు. ఇందులో పరిశ్రమలో నేర్చుకునే ఇంటర్న్‌షిప్స్, ప్రాక్టికల్ కాప్స్టోన్ ప్రాజెక్టులు, పరిశ్రమ నిపుణుల మెంటరింగ్, పెగా నిర్వహించే ట్రెయిన్-ది-ట్రైనర్ (టీటీటీ) ద్వారా అధ్యాపకుల నైపుణ్యాల అభివృద్ధి వంటి అంశాలు ఉంటాయి. ఈ కార్యక్రమం కోసం కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం (ఎంఓయూ) ప్రపంచ ప్రఖ్యాత టెక్నాలజీ సంస్థల సమక్షంలో సంతకం చేయడం దీని బలమైన పరిశ్రమ అనుసంధానాన్ని సూచిస్తోంది. యూఈఎం కోల్‌కతాతో ఈ భాగస్వామ్యం ద్వారా పెగా సంస్థ తూర్పు భారతదేశంలో తమ అకడమిక్ దృక్పథాన్ని మరింత బలపరచింది. ఇది ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు గ్లోబల్ టెక్ కంపెనీలతో కలిసి ప్రతిభావంతులైన నిపుణులను తయారు చేసే విధానానికి ఆదర్శంగా నిలుస్తోంది.

ఈ సందర్భంగా పెగా సిస్టమ్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ విశ్వేశ్వరయ్య మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం ద్వారా మన



విశ్వవిద్యాలయ అకడమిక్ ప్రోగ్రామ్ ప్రభావాన్ని విస్తరించడంలో ఒక కీలకమైన అడుగు వేస్తున్నామన్నారు. ఇప్పటికే టెక్నాలజీని ప్రాథమికంగా స్వీకరిస్తున్న అకడమిక్ వ్యవస్థలో ఉద్యోగ అర్హత వంటి అంశాలను బలంగా పొందుపరుస్తున్నామని చెప్పారు. ఈ రోజుల్లో ఈ తరహా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను ఎంపిక చేసుకునే అవకాశం లేదన్నారు. అవి భారతదేశ డిజిటల్ ఆశయాలు, దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వానికి కీలకమన్నారు. యూఈఎంతో దేశవ్యాప్తంగా డిజిటల్ నైపుణ్య లోటును పూరించడమే మా లక్ష్యమన్నారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా వర్క్ ఫోర్స్ ను తీర్చిదిద్దడమే మా అభిలాష అన్నారు.

ఈ సందర్భంగా యూనివర్సిటీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ మేనేజ్‌మెంట్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ సజల్ దాస్‌గుప్తా మాట్లాడుతూ ఇది భారతదేశ ఉన్నత విద్యా వ్యవస్థకు ఒక విప్లవాత్మకమైన అడుగు అన్నారు. ఇప్పటి నుంచి మా విద్యార్థులు కేవలం డిగ్రీతోనే సరిపెట్టుకోరన్నారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన డిజిటల్ సర్టిఫికేషన్లతో పాటు ఉద్యోగావకాశాలు వెంటనే పొందగల నైపుణ్యాలతో కూడిన వారిగా ఉత్తీర్ణులవుతారని తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఉద్యోగ పరిస్థితుల్లో ఇది అత్యవసరం అన్నారు.

## మొక్కలు నాటి పర్యవరణాన్ని కాపాడాలి : -ఫారెస్ట్ రెంజ్ అధికారి లక్ష్మణ్

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 5) ః మొక్కలు నాటి పర్యవరణాన్ని కాపాడాలని ఫారెస్ట్ రెంజ్ అధికారి లక్ష్మణ్ అన్నారు. కౌన్సిల్ ఫర్ రెవల్యూషన్, పర్యావరణ సంస్థ సంయుక్తంగా నిర్మిస్తున్న యంగ్ ఎర్త్ లీడర్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం చేవెళ్ల ఆదర్శ పాఠశాలలో రిటైర్డ్ డిప్యూటి రెంజ్ అధికారి మహ్మద్ రఫీ మోహిద్దీన్ ఆధ్వర్యంలో 20రకాల ఔషద మొక్కలతో తోట ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఫారెస్ట్ రెంజ్ అధికారి లక్ష్మణ్ మాట్లాడుతూ....పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలని సూచించారు. కౌన్సిల్ ఫర్ రెవల్యూషన్, పర్యావరణ సంస్థ గత 15ఏళ్లుగా పర్యావరణ పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. పాఠశాల లోని లక్ష్మి, తేజ, ఆలియా, బింధు, న్యాన్సీ, సమాఫలక్, మనస్వికి విద్యార్థులను ఎర్త్ లీడర్స్‌గా ఎంచుకుని చిన్న వయస్సు నుండే పర్యావరణ పరిరక్షణ కోసం అవగాహన కార్యక్రమాలు చేస్తూ పూడమి నాయకులుగా ముందుండి నడిపించాల న్నారు. అనంతరం మోడల్ స్కూల్ విద్యార్థులను డీర్ పార్కు సందర్శనకు ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ చిన్నాపురెడ్డి, ఉపాధ్యాయులు మహేశ్వర్‌రావు, ఆంజనేయులు, యంగ్ ఎర్త్ లీడర్ ప్రోగ్రామ్ జిల్లా కోఆర్డినేటర్ రజినికాంత్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## ఒక్క గంట ఫోన్‌కు సెలవు బంధాలకు స్వేచ్ఛ




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : స్వతంత్ర భారతదేశ 78వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని, ప్రముఖ హోమ్ అప్లయన్స్ బ్రాండ్ కెన్‌స్టార్ వినూత్న ప్రచారాన్ని ప్రారంభించింది. "నో ఫోన్ అవర్" పేరుతో దేశవ్యాప్తంగా నిర్వహించనున్న ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు ఆగస్టు 15న సాయంత్రం 6 గంటల నుండి 7 గంటల వరకు తమ మొబైల్ ఫోన్లను పక్కన పెట్టి, కుటుంబ సభ్యులు, స్నేహితులు, మిత్రులతో అర్థవంతమైన సమయం గడపాలని పిలుపునిస్తోంది. కెన్‌స్టార్ సీఈఓ సునిల్ జైన్ మాట్లాడుతూ, ఇది కేవలం ప్రచార కార్యక్రమం మాత్రమే కాక, నేటి డిజిటల్ ప్రపంచంలో మనిషి తన ఆత్మను మరిచిపోతున్న వేళ, ఈ నో ఫోన్ అవర్ ద్వారా మన మూలాల వైపు మళ్లే అవకాశం కలుగుతుందని తెలిపారు. స్వేచ్ఛ అనేది కేవలం భౌతికంగా కాదు, మానసికంగా కూడా అవసరమని, ఆ ఒక్క గంటలో మనం మన ఫోన్ల నుంచి స్వేచ్ఛను తీసుకుని మనుషుల మధ్య బంధాన్ని పునరుద్ధరించుకోవాలన్నారు. ఈ ఉద్యమానికి గుర్తుగా కెన్‌స్టార్ రూపొందించిన విజువల్ ఐడెంటిటీ ఫోన్‌కు బదులుగా చేతి సంకేతాన్ని చూపిస్తూ, "నో ఫోన్ అవర్ జస్ట్ ఫ్రీడమ్ " అనే శక్తివంతమైన సందేశాన్ని కలిగి ఉంది. ఇది నేటి తరం స్వాతంత్ర్య భావనకు నూతన అర్థం అందించాలనే లక్ష్యంతో రూపొందించబడింది. ఈ ప్రచారం ప్రధానాంశాలు ఇలా ఉన్నాయి

ఆగస్టు 15న సాయంత్రం 6 గంటల నుండి 7 గంటల వరకు మొబైల్ ఫోన్లను పక్కన పెట్టాలని పిలుపు, కుటుంబ సభ్యులు, స్నేహితులతో అర్థవంతమైన సమయాన్ని గడపాలనే ఆహ్వానం,కెన్‌స్టార్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న డిజిటల్ ప్లెడ్జ్ వాల్‌లో ప్రమాణం చేయవచ్చునని సూచన, సోషల్ మీడియాలో నో ఫోన్ అవర్ హ్యాష్‌ట్యాగ్‌తో అనుభవాలు, వీడియోలు, ఆడియో సందేశాలను పంచుకోవచ్చన్న అభ్యర్థన. టెక్నాలజీ మనల్ని ప్రపంచంతో కలిపినప్పటికీ, మనకు అత్యంత దగ్గరైన వారితో సంబంధాన్ని దూరం చేసింది. ఈ నో ఫోన్ అవర్ ప్రచారం ద్వారా, ప్రజలంతా తమ డివైజ్‌లను పక్కన పెట్టి, మానవ సంబంధాలను మళ్లీ ఆస్వాదించాలన్న సంకల్పంతో కెన్‌స్టార్ ముందుకొచ్చింది.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి



కందుకూరు,మేజర్‌న్యూస్( ఆగస్టు 05): సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని మండల గౌడ సంఘం అధ్యక్షులు ఆనేగౌని పాండుగౌడ్ పిలుపునిచ్చారు. సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకుని డాక్టర్ వట్టికూటి రామారావు అధ్యక్షతన ఈ నెల 10 రవింద్రభారతి జరిగే ఉత్సవాలలో భాగంగా మంగళవారం మండల గౌడ సంఘం సభ్యులు గోడపత్రికను విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...మాజీ మండలి చైర్మన్ కనకమామిడి స్వామిగౌడ్, రాష్ట్ర నలుమూలల నుండి గౌడ సంఘం నాయకులు తరలివస్తున్నందున మండలం నుండి పెద్ద ఎత్తున గౌడన్నలు తరలివెళ్ళాలని సూచించారు. కార్యక్రమంలోరమేష్‌గౌడ్, దేవేందర్ గౌడ్, యుగేందర్ గౌడ్,సౌడపు శేఖర్ గౌడ్, బాల్‌రాజ్ గౌడ్,శ్రీరాములు గౌడ్, రవీందర్ గౌడ్,వెంకటేష్ గౌడ్,సురేష్ గౌడ్, తిరుపతిగౌడ్,కృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం : సీడీపీవో శాంతిశ్రీ

కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 05):తల్లి పాలు బిడ్డకు అమృతంతో సమానమని సీడీపీవో శాంతి శ్రీ అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మంగళవారం మండలంలోని కందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ... తల్లిపాలు బిడ్డకు సరైన పోషకాహారాన్ని అందిస్తుందని, చనుపాలల్లో విటమిన్లు,మాంస కృతులు,కొవ్వులు మిశ్రమం ఉంటుందని తెలిపారు. తల్లిపాలు బిడ్డ జీర్ణ వ్యవస్థకు ఎలాంటి సౌకర్యాన్ని కలిగించవని మొదటి ఆరు నెలలు ఎలాంటి ఫార్ములా లేకుండా ప్రత్యేకంగా తల్లిపాలు తాగే పిల్లలకు చెవి ఇన్ఫెక్షన్లు,శ్వాసకోశ వ్యాధులు వచ్చే అవకాశం చాల తక్కువగా ఉంటాయన్నారు. బాల్యంలో తల్లిపాలు తాగిన పిల్లలకు ఐక్యూ స్థాయి ఎక్కువగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ మెడికల్ అధికారి సుల్తానా, డాక్టర్ అఖిల, సూపర్‌వైజర్ ఇందిర, అంగన్వాడీ టీచర్లు యశోద, రేణుక, సుమతి, సౌభాగ్య, సరస్వతి, దీపా, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్యను సత్వరమే పరిష్కరించాలి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : త్రాగునీటి సమస్యపై సత్వర చర్యలు చేపట్టాలని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం 129 సూరారం డివిజన్ పరిధిలోని పలు కాలనీలవాసులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి మంజీరా నీటి సరఫరా, త్రాగునీటి సమస్యపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ రోజురోజుకు విస్తరిస్తున్న నగరానికి, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మంచి నీరు అందించేలా, త్రాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపడుతున్నామని అన్నారు. అనంతరం జలమండలి అధికారులతో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే, ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేస్తూ గతంలో మాదిరిగా నీటిని సరఫరా చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, డివిజన్ యూత్ అధ్యక్షులు దొడ్ల శ్రీనివాస్, సంక్షేమ సంఘాల సభ్యులు కె. శ్రీనివాస్ రెడ్డి, శ్రీను, దారం శివ గుప్తా, యాదయ్య గౌడ్, బషీర్, సురేష్ బాబు, సురేష్, చంద్రశేఖర్, అమృత, లత, లక్ష్మీ, రమేష్, మహేష్, సత్తి, సదానందం, జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మైనంపల్లి హన్మంతరావు కృషితో మౌలాలి పోలీసు స్టేషన్ ఏర్పాటు

### పోతుల వినోద్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కృషితో మౌలాలిలో నూతనం గా పోలీస్ స్టేషన్ మంజూరైందని కాంగ్రెస్ పార్టీ మౌలాలి 138 డివిజన్ ప్రెసిడెంట్ పోతు ల వినోద్ యాదవ్ అన్నారు. మంగళ వారం మౌలాలి చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు టపాసులు కాల్చి, స్వీట్లు తినిపించుకుని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మౌలాలిలో పోలీసు స్టేషన్ ఏర్పాటులో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కీలక బాధ్యత పోషించారని మౌలాలి డివిజన్ ప్రజలు అందరి తరుపున ఆయనకు ప్రతిపక్ష కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా మంజూ రైన మౌలాలి పోలీస్ స్టేషన్ భవనం కోసం మైనంపల్లి హన్మంతరావు, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ తో మాట్లాడారని అన్నారు. తాత్కాలికంగా కొంత కాలం పాటు వార్డు కార్యాలయాన్ని మౌలాలి పోలీస్ స్టేషన్ కు కేటాయించాలని మైనంపల్లి కోరగా, కమి షనర్ ఆర్ వి కర్ణన్ సమ్మతించారని కాంగ్రెస్ నాయకులు చెప్పారు. మౌలాలి పోలీస్ స్టేషన్ కోసం కోటిన్నర రూపాయలు నిధులు మంజూరైనాయని, మౌలాలిలో ఉన్న కుషా యిగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ప్రక్కన గల ఖాళీ స్థలంలో భవన నిర్మాణం చేపడతార న్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన ముగిసిన అనంతరం ఆగస్టు 15వ తేదీన పోలీసు స్టేషన్ భవన నిర్మాణానికి శంకుస్థా పన కార్యక్రమం ఉంటుందని ఆయన తెలి పారు. ఏళ్ల తరబడి అపరిష్కృ తంగా ఉన్న మౌలాలి కమాన్ రోడ్డు విస్తరణ పనులు మైనంపల్లి హన్మంతరావు నాయకత్వంలో పూర్తయ్యాయని, అదే విధంగా నేడు మౌలా లికి పోలీసు స్టేషన్ మంజూరైందన్నారు. ఎమ్మెల్యేగా తన హయంలో కోట్లాది నిధులు తీసుకుని వచ్చి మౌలాలి డివిజన్ అభివృద్ధికి మైనంపల్లి హన్మంతరావు ఎంతో కృషి చేశా రని పోతుల వినోద్ యాదవ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకు లు గున్నాల అరుణ్ గౌడ్, వెంకటేష్, నర్సింగ్ రావు, మజర్, ఫారుక్, ఆలీజాన్, మందభా స్కర్, ఎల్లం,సలీం, షకీల్, సిద్ధి, మహమూద, పాండురంగ చారి, ప్రేమ్ మల్లేష్, జగదీష్, సత్తన్న, భీమ్రావు, సందీప్, రమేష్, అత్తర్, సాయి, ఉపేందర్ రెడ్డి, కుమార్, పద్మ, కాసింబీ తదితరులు పాల్గొన్నారు

# కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిషన్ నివేదిక తప్పుల తడక

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు





కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కాళేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెసు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిషన్ నివేదిక తప్పుల తడకని, కేవలం గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని నిందిచడమే లక్ష్యంగా నివేదికను తయారు చేసినట్లుగా ఉందని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కాళేశ్వరం ప్రాజెక్టు పై కమీషన్ నివేదిక లో ఎత్తి చూపిన అంశాలపై మాజీ మంత్రి హరీశ రావు ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమాన్ని చూసేందుకు నియోజకవర్గంలోని ముఖ్య నాయకులతో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గండిమైసమ్మ లోని పార్టీ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ శాంబీపూర్ రాజు, కుత్బుల్లాపూర్, ఎమ్మెల్యే వివేకానంద తో కలిసి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమాన్ని చూశారు. అనంతరం మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కమిషన్ నివేదిక ఏకపక్షంగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీ మంత్రి హరీశ్రావులను అప్రదిష్ట పాలు చేసేందుకు ప్రయత్నించడం సరికాదన్నారు. ఎలాంటి తప్పిదాలు లేకుండా కేంద్ర ప్రభుత్వం అనుమతులతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో కేవలం రెండు పిల్లర్స్ కుంగిపోతేనే కాంగ్రెసు ప్రభుత్వం రాద్దంతం చేయడం తగదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఎన్నో తప్పిదాలు జరిగాయని, ఎస్ ఎల్ బి సి టన్నెల్ కూలిపోయి కార్మికులు, ఇంజనీర్లు చనిపోయారని దానికి ముందుగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కు మరమ్మతులు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, కోడిగుడ్డు మీద ఈకలు పీకినట్లు లేని పోని ఆరోపణలతో కాలం గడుపుతున్నారని విమర్శించారు. మాజీ మంత్రి హరీశ్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో పూర్తిగా ప్రాజెక్ట్ అన్ని అనుమతులతో అటు కేంద్రం ఇటు క్యాబినెట్, అసెంబ్లీ, గవర్నర్ అనుమతితో చేపట్టనట్లుగా స్పష్టమైందన్నారు. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు, రైతులకు న్యాయం చేకూర్చే పనులను చేపట్టాలని, అనవసరపు ఆరోపణలతో కేసీఆర్ ను టార్గెట్ చేస్తూ విమర్శల పాలు కావద్దని హితవు పలికారు.

# నేడు..పోతుకూచి సభ

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : విశ్వ సాహితీ వ్యవస్థాపకులు డా. పో తు కూ చి సాంబశివరావు 8 వ వర్ధంతి సభ నేడు నిర్వహిస్తున్నారు.అశోక్ నగర్ కల్చరల్ వెల్ఫే ర్ అసోసియేషన్ లో ఈ సభ ఉదయం 10 గంటలకు వుంటుంది.డా. టి. గౌరీ శంకర్ అచార్య కడారి సత్య మూర్తి వంశీ రామరాజు బైసా దేవదాసు పొత్తూరి సుబ్బారావు డా. కసిరెడ్డి వెంకట రెడ్డి హైమవతి భీమన్న తంగిరాల చక్రవర్తి అతిధులుగా హాజరవుతున్నారు.విశ్వ సాహితి సెక్రటరీ గోళ్లమూడి పద్మావతి సభను సమన్వయము చేస్తారు.కవి సమ్మేళ్ళనం సావనీర్ ఆవిష్కరణ ఉంటుంది

# కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు నిరసనలు

### టీపీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్:తెలంగాణలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించే విషయమై కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలను చేపట్టామని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ అన్నారు.ఈ విషయమై ఆమె మంగళవారం మాట్లాడుతూ రిజర్వేషన్ల అనుబంధమైన ఆర్డినెన్స్ బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి వద్ద పెండింగ్ ఉందన్నారు.దాన్ని ఆమోదింప చేయిచేందుకు రాష్ట్రంలోని కాంగ్రెస్ శ్రేణులంతా దిల్లీలో నిరసనకు దిగాయన్నారు.అంతేకాకుండా మొదటి దశలో భాగంగా కాంగ్రెస్ ఎంపీలు 42 శాతం రిజర్వేషన్లపై వాయిదా తీర్మానం ఇచ్చి చర్చకు తీసుకొచ్చిన విషయాన్ని నొక్కి చెప్పారు. నేడు దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా జరుగుతుందన్నారు.ధర్నాకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే,కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్,ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు సహా వంద మంది కాంగ్రెస్ ఎంపీలతో పాటు ఇతర పార్టీల నేతలు కూడా హాజరవుతారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని బీసీ వర్గాల ప్రయోజనాలను పరిరక్షించాలన్న లక్ష్యంతో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు.ఆగస్టు 7న ముఖ్యమంత్రి, మంత్రులు,ఎంపీలు,ఎమ్మెల్యేలతో సహా దాదాపు 200 మంది ప్రతినిధుల బృందం రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం సమర్పించనుందని తెలిపారు.తెలంగాణలో బీసీలకు రిజర్వేషన్లు 29 నుంచి 42 శాతానికి పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధంగా అన్ని చర్యలు తీసుకుందని వివరించారు.ఇక రాష్ట్రపతి ఆమోదమే ఆలస్యమని కోట నీలిమ అన్నారు.బీసీలకు న్యాయం చేయడంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ప్రకటించారు.

# మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కు ఆహ్వానం



జీడిమెట్ల మేజర్ న్యూస్ : భౌరంపేట శ్రీ శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవాలయ ఆలయకమిటీ సభ్యులు మంగళవారం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ను కలిశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో దుండిగల్ మున్సిపాలిటీలోని భౌరంపేట శ్రీ శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవాలయంలో ఈ నెల 8 నుండి 11 వరకు జరిగే వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని ముఖ్యతిధిగా పాల్గొనాలని ఆలయకమిటీ సభ్యులు ఆహ్వానపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ ఆహ్వానపత్రాన్ని స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో యాదిరెడ్డి, సురేందర్ రెడ్డి, బాల్ రెడ్డి, సత్తిరెడ్డి, విజయ్ గౌడ్, చంద్ర శేఖర్ రెడ్డి, గోపాల్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,
సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు
ఆసక్తిగల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072